V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం

16-12-2024

సంపుటి : 01 । సంచిక : 224 । పేజీలు : 12 । వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్








# దిల్లీ ఎన్నికలకు ఆప్ తుది జాబితా విడుదల..





**దిల్లీ:** దేశ రాజధాని నగరం దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల తుది జాబితా విడుదలైంది. వచ్చే ఏడాది ఆరంభంలో మొత్తం 70 స్థానాలు కలిగిన దిల్లీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఆప్ మూడు జాబితాలను ప్రకటించగా.. తాజాగా 38మంది అభ్యర్థులతో తుది జాబితాను విడుదల చేసింది. దీని ప్రకారం.. ఆప్ అధినేత, మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ న్యూదిల్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేయనుండగా.. సీఎం ఆతిశీ మరోసారి కాల్కాజీ సీటు నుంచి బరిలో నిలుస్తున్నారు. అలాగే, గ్రేటర్ కైలాశ్ సీటు నుంచి సౌరభ్ భరద్వాజ్, బాబర్‌పుర్ నుంచి గోపాల్‌రాయ్, ఓఖ్లా నుంచి అమానతుల్లా ఖాన్, షాకుర్‌బస్తీ నుంచి సత్యేందర్‌కుమార్ జైన్‌ను బరిలో దించింది. ఈ ఎన్నికల్లో 20మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలకు సీట్లు నిరాకరించింది. కస్తూర్బానగర్ నుంచి ఎమ్మెల్యేగా ఉన్న మదన్‌లాల్ స్థానంలో రమేశ్ పెహల్వాన్‌ను పోటీకి దించింది. బీజేపీని వీడిన రమేశ్ పెహల్వాన్.. తన సతీమణి కుసుమ్‌లత (కౌన్సిలర్)తో కలిసి ఈ ఉదయమే ఆప్‌లో చేరారు.

మరోవైపు, న్యూదిల్లీ సీటులో కాంగ్రెస్ నుంచి దివంగత సీఎం షీలా దీక్షిత్ తనయుడు సందీప్ దీక్షిత్ బరిలో ఉండటంతో.. కేజ్రీవాల్‌కు గట్టి పోటీ ఎదురయ్యే అవకాశం ఉంది. ఆప్ పూర్తి ఆత్మవిశ్వాసంతో 70 స్థానాల్లో అభ్యర్థుల్ని నిలబెట్టినట్లు మాజీ సీఎం కేజ్రీవాల్ 'ఎక్స్' వేదికగా ప్రకటించారు. 'భాజపా అదృశ్యమైంది. ఆ పార్టీకి సీఎం అభ్యర్థి లేరు, ఒక టీమ్‌లేదు. ప్రణాళిక లేదు.. దిల్లీపై ఒక విజన్ లేదు. వాళ్ల నినాదం ఒక్కటే.. కేజ్రీవాల్‌ను తొలగించాలన్నదే వాళ్లకు ఉన్న ఏకైక మిషన్' అని విమర్శించారు. 'ఆప్‌కు దిల్లీ అభివృద్ధి పట్ల ఒక స్పష్టమైన విజన్ ఉంది. దీన్ని అమలు చేసేందుకు విద్యావంతులతో కూడిన టీమ్ ఉంది. గత పదేళ్లలో చేసిన పనులు అనేకం ఉన్నాయి. ఎవరు పనిచేశారో వాళ్లకే దిల్లీ ప్రజలు ఓటేస్తారు తప్ప దూషించేవారికి కాదు'' అని పేర్కొన్నారు.

### ప్రజల దృష్టి మరల్చడానికి

## నెహ్రూ పేరును వాడుకుంటున్నారు

**దిల్లీ:** ఎన్డీఏ ప్రభుత్వ పాలనలో ఉన్న వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి మొదటి భారత ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ పేరును ప్రధాని నరేంద్ర మోదీ వాడుకుంటున్నారని కాంగ్రెస్ మండిపడింది. కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ తన తప్పులను కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. అందువల్లే ప్రస్తుత ఎన్డీఏ పాలనలో జరుగుతున్న అరాచకాలు, విపరీత పరిస్థితుల నుంచి దేశం దృష్టిని మరల్చేందుకు దివంగత భారత మాజీ ప్రధాని నెహ్రూ పేరును వాడుకుంటున్నారని దుయ్యబట్టారు. కాంగ్రెస్ హయాంలో దేశంలో రాజ్యాంగబద్ధమైన పాలన ఉండేదని..కానీ ఎన్డీఏ పాలనలో రాజ్యాంగాన్ని నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. 2014కు ముందు కాంగ్రెస్ పాలనలో భారత్ సాధించిన విజయాలను మోదీ గుర్తుచేసుకోవాలని సూచించారు.

కాగా ప్రధాని మోదీ శనివారం లోక్‌సభలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా ఉన్న సమయంలో రాజ్యాంగాన్ని మార్చడానికి ప్రయత్నించారని తెలిపారు. అనంతరం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన ఇందిరా గాంధీ ఎమర్జెన్సీ విధించారని, రాజ్యాంగ హక్కులను హరించారని పేర్కొన్నారు. వారిపై ఉన్న ఈ మచ్చ ఎప్పటికీ పోదని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 60 ఏళ్లలో 75 సార్లు రాజ్యాంగాన్ని మార్చిందని ప్రధాని ఆరోపించారు. ఇప్పుడు రాజ్యాంగాన్ని రక్షించాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్ అప్పుడు ఏమి చేసిందని ప్రశ్నించారు.

### 2019లో నెత్తిన చెయ్యిపెట్టి..

## ఆస్తులే రాయించుకునే పరిస్థితి: సీఎం చంద్రబాబు



**విశ్వంభర, విజయవాడ:** పొట్టి శ్రీరాములు అమరజీవిగా ఖ్యాతి పొందారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం కార్యక్రమం నిర్వహించారు. దీంతో పాటు భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావ సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆత్మార్పణం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి దోహదం చేసిందన్నారు. ఆయన ప్రాణ త్యాగం తర్వాత తెలుగు రాష్ట్రం ఏర్పడిందన్నారు.

''పొట్టి శ్రీరాములు స్ఫూర్తిని రాష్ట్రం మొత్తం నింపాలని పవన్ చెప్పారు. నెల్లూరు జిల్లాను పొట్టి శ్రీరాములు జిల్లాగా పేరు మార్చాను. త్వరలో పొట్టి శ్రీరాములు పేరుతో ఏపీలో తెలుగు వర్సిటీ ఏర్పాటు చేస్తాం. గత ఐదేళ్లు ఇంత స్వేచ్ఛ ఉండేదా? పొట్టి శ్రీరాములు సొంతూర్లో అభివృద్ధి కార్యక్రమాలు తలపెట్టాం. మేం ప్రారంభించిన అభివృద్ధిని గత ప్రభుత్వం పక్కన పెట్టింది. వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనం వైపు నడిపించింది. అమరావతిని, పోలవరాన్ని గత ప్రభుత్వం నాశనం చేసింది. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజమే మా లక్ష్యం. 2019లో నెత్తిన చెయ్యిపెట్టి.. ఆస్తులే రాయించుకునే పరిస్థితి తెచ్చారు. గత ప్రభుత్వంలో అనుభవించిన నరకాన్ని ప్రజలు గుర్తుపెట్టుకోవాలి. కేంద్రంలో మన పరపతి పెరగడం వల్ల.. రాష్ట్రానికి మంచి జరుగుతోంది'' అని చంద్రబాబు చెప్పారు. కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ , మంత్రి అచ్చెన్నాయుడు పాల్గొన్నారు.

## సినిమాల నుంచి మంచి కన్నా చెడే ఎక్కువగా తీసుకుంటున్నారు



- హోంమంత్రి అనిత

**విశ్వంభర, పాలకొల్లు:** సమాజంలో మొదటి పోలీసింగ్ అమ్మే చేయాలని హోంమంత్రి అనిత అన్నారు. ఆడపిల్లలను రక్షించాలనే ఉద్దేశంతో 'సేవ్ ది గర్ల్ చైల్డ్' కార్యక్రమాన్ని మంత్రి నిమ్మల రామానాయుడు చేపడుతున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు తర్వాత అంతే కార్యదక్షతతో పనిచేసే వ్యక్తి నిమ్మల రామానాయుడు అని పేర్కొన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో 'సేవ్ ది గర్ల్ చైల్డ్' పేరుతో 2కె రన్ నిర్వహించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ.. ఎంతో మంది మాదక ద్రవ్యాల బారిన పడుతున్నారని వివరించారు. సినిమాల నుంచి మంచి కన్నా చెడే ఎక్కువగా తీసుకుంటున్నారని చెప్పారు. ఆడబిడ్డలకు రక్షణ కల్పించినప్పుడే నిజమైన హీరోలవుతారని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల నిర్మూలనకు ఈ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆడబిడ్డలను రక్షిద్దాం.. సమాజాన్ని కాపాడుకుందాం అని పిలుపునిచ్చారు.

### ఆడపిల్లలకు అవకాశాలు ఇస్తే బాగా రాణిస్తారు

- మంత్రి నిమ్మల

ఆడపిల్లలను కాపాడాలనే నినాదంతో 'సేవ్ ది గర్ల్ చైల్డ్' కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. తాను తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన నాటి నుంచి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. సామాజిక బాధ్యత కింద దీన్ని చేపడుతున్నట్లు వివరించారు. మహిళలకు సమాన ఆస్తి హక్కు ఇచ్చిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ అని వివరించారు. స్త్రీలు ఎవరిపై ఆధారపడకూడదనే చంద్రబాబు డ్వాక్రా సంఘాలు తెచ్చారని చెప్పారు. వారి రక్షణ కోసం కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ప్రతి ఇంట్లో ఆడపిల్లలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు. ఆడపిల్లలకు అవకాశాలు ఇస్తే బాగా రాణిస్తారన్నారు.

## సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌ను తన పెళ్లికి ఆహ్వానించిన పీవీ సింధు



**విశ్వంభర, హైదరాబాద్:** తన వివాహానికి రావాల్సిందిగా ఏపీ సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను బ్యాడ్మింటన్ స్టార్ పీవీ సింధు ఆహ్వానించింది. ఆదివారం సాయంత్రం ఉండవల్లిలోని నివాసంలో చంద్రబాబుకు, మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో డిప్యూటీ సీఎంను తండ్రి రమణతో కలిసి వివాహ ఆహ్వాన పత్రిక అందజేసింది. ఈ నెల 22న వెంకట దత్త సాయిని సింధు పెళ్లి చేసుకోబోతున్న సంగతి తెలిసిందే. మరోవైపు అత్యంత సన్నిహితుల సమక్షంలో కాబోయే ఈ దంపతులు నిశ్చితార్థం చేసుకున్న విషయం తెలిసిందే.

# భారత్‌లో అక్రమ చొరబాట్లు..

### కేంద్రానిదే బాధ్యత: ఆతిశీ



**దిల్లీ:** భారత్‌లోకి అక్రమంగా ప్రవేశిస్తున్న రోహింగ్యాలు వారి పునరావాసాలపై దిల్లీ ముఖ్యమంత్రి ఆతిశీ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అంశంపై కేంద్రమంత్రి అమిత్ షాకు లేఖ రాశారు. అక్రమ చొరబాట్లకు కేంద్రమే బాధ్యత వహించాలన్నారు.

''నిత్యం బంగ్లాదేశ్ నుంచి వేల సంఖ్యలో అక్రమచొరబాట్లు జరుగుతున్నట్టు ఇటీవల ఓ మీడియా సంస్థ కథనం ప్రచురించింది. వారు సరిహద్దును ఎలా దాటుతున్నారో తెలిపింది. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం దేశ సరిహద్దులను రక్షించడంలో విఫలమైన తీరుకు ఇది అద్దం పడుతోంది. అంతేకాకుండా రోహింగ్యాలకు దిల్లీలో పునరావాసంతో పాటు తగిన వసతులు కల్పించేందుకు కేంద్రం ప్రయత్నిస్తోంది'' అని ఆతిశీ లేఖలో పేర్కొన్నారు.

ఇదే విషయంపై ఇటీవల ఆప్ జాతీయ కన్వీనర్ కేంద్రంపై నిప్పులు చెరిగారు. ఆయన ఆరోపణలపై స్పందించిన భాజపా.. ఎన్నికల్లో రోహింగ్యాలను ఓటు బ్యాంకుగా మార్చేందుకు ఆప్ ప్రయత్నిస్తోందని ఆరోపించింది. కేజ్రీవాల్‌పై చేసిన ఆరోపణలపై తాజాగా స్పందించిన ఆతిశీ లేఖలో ఈ వ్యాఖ్యలు చేశారు. కాగా.. దిల్లీలో అసెంబ్లీ ఎన్నికలకు ఆప్ అభ్యర్థుల తుది జాబితా విడుదల చేసింది.

జమిలి ఎన్నికల బిల్లులపై పునరాలోచనలో కేంద్రం..!

మొత్తం 70 స్థానాలు కలిగిన దిల్లీ అసెంబ్లీకి జరగనున్న ఎన్నికలకు ఇప్పటికే ఆప్ మూడు జాబితాలను ప్రకటించగా.. తాజాగా 38మంది అభ్యర్థులతో తుది జాబితాను విడుదల చేసింది. ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ న్యూదిల్లీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగుతుండగా.. సీఎం ఆతిశీ మరోసారి కాల్కాజీ నుంచి పోటీకి సిద్ధమయ్యారు. ఈ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకునేందుకు లేదని ఇప్పటికే ఆప్ స్పష్టం చేసింది.

## సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు

### గద్దర్ పాట వంద ఉపన్యాసాలకు సమానం

- మాజీ మంత్రి హరీశ్‌రావు




**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ ఉద్యమ చరిత్రను ఒక పుస్తక రూపంగా తీసుకురాలేకపోయామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు అన్నారు. గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సిద్దిపేట పట్టణంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ సాహిత్య కార్యక్రమం జరిగింది. హరీశ్‌రావు పాల్గొని ప్రజా యుద్ధనౌక సాహిత్య పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేటలో గద్దర్ విగ్రహం ఏర్పాటు చేసి భారీ బహిరంగ సభ పెట్టనున్నట్టు తెలిపారు. తెలంగాణ ఉద్యమానికి గద్దర్ అండగా నిలబడ్డారని, ఆయన పోరాట స్ఫూర్తి భావితరాలకు కొనసాగిద్దామని పిలుపునిచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి జై తెలంగాణ అనలేదు.. ఏ నాడూ అమరవీరులకు నివాళులు అర్పించలేదన్నారు. గద్దర్ చరిత్రపై డాక్యుమెంటరీ తీస్తే తాను సహాయం చేస్తానని తెలిపారు. మలిదశ ఉద్యమంలో 'పొడుస్తున్న పొద్దు మీద' పాట ఎంతో స్ఫూర్తినిచ్చిందన్నారు. గద్దర్ పాట వంద ఉపన్యాసాలకు సమానమన్నారు.

### నా ఎదుగుదలకు..పతనానికి

# "గాంధీ కుటుంబమే" కారణం: మణిశంకర్ అయ్యర్




**దిల్లీ:** కాంగ్రెస్ సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కాంగ్రెస్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. రాజకీయాల్లో తాను అంచెలంచెలుగా ఎదగడానికి ''గాంధీ కుటుంబం'' ఎంత కారణమో అదే విధంగా రాజకీయాల్లో పతనం కావడానికి కూడా అంతే కారణమని అన్నారు. ఆ పార్టీలో చిన్న నేతలకు సరైన గుర్తింపు ఉండేది కాదని పేర్కొన్నారు. ఎన్నో ఏళ్లు కాంగ్రెస్ పార్టీకి సేవ చేసినా.. అగ్రనాయకత్వం తనను సస్పెండ్ చేసిందన్నారు. అగ్రనేత సోనియా గాంధీని కలుద్దామని ఎన్నిసార్లు ప్రయత్నించినా అవకాశం లభించలేదన్నారు. తర్వాత రాహుల్ గాంధీతో ఒకసారి, ప్రియాంక గాంధీతో రెండు సార్లు మాట్లాడినట్టు తెలిపారు. ప్రియాంకది దయా హృదయం అని.. అప్పుడప్పుడూ తనకు ఫోన్ చేసి, బాగోగులు తెలుసుకుంటూ ఉంటారని వెల్లడించారు.

కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలో 2012లో తలెత్తిన ద్వంద్వ సంక్షోభాల వల్ల పార్టీకి కొంతమేర ఎదురుదెబ్బ తగిలిందని అన్నారు. సోనియా గాంధీ అనారోగ్యం, అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు బైపాస్ సర్జరీ జరగడం వల్ల వారు పార్టీకి అందుబాటులో లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డామన్నారు. అయితే ఆ సమయంలో సీనియర్ నేత ప్రణబ్ ముఖర్జీ పార్టీని ఒంటి చేత్తో నడిపించారని గుర్తు చేసుకున్నారు. రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్‌పర్సన్, ప్రముఖ రాజకీయ నాయకురాలు నజ్మా హెప్తుల్లా కాంగ్రెస్‌పై ఇటీవల సంచలన ఆరోపణలు చేసిన విషయం తెలిసిందే. తాను ఇంటర్ పార్లమెంటరీ యూనియన్ (ఐపీయూ) అధ్యక్షురాలిగా ఎన్నికయ్యాక సోనియా గాంధీకి ఫోన్ చేస్తే గంటపాటు లైన్‌లో ఉంచారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కోసం ఎంతో కృషి చేసిన తనలాంటి వారికి ఆ పార్టీ సరైన ప్రాధాన్యత ఇవ్వలేదని..దాని వల్ల అగ్రనేతలు, పార్టీ శ్రేణుల మధ్య అభిప్రాయభేదాలు వచ్చాయన్నారు. పార్టీ పెద్దల సలహాలు, సూచనలను పట్టించుకునే వారు కాదని.. అందువల్లే ఎందరో రాజకీయ అనుభవజ్ఞులు కాంగ్రెస్‌ను వీడాల్సి వచ్చిందని రాసుకొచ్చారు. ఈ క్రమంలో సీనియర్ నేత మణిశంకర్ అయ్యర్ కూడా కాంగ్రెస్‌పై ఆరోపణలు చేయడం గమనార్హం.

# ఘనంగా పోచమ్మ ఆలయ ఐదవ వార్షికోత్సవం



**విశ్వంభర, హైదరాబాద్ :** ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీలో పోచమ్మ అమ్మవారి ఐదవ వార్షికోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ ఆధ్వర్యంలో ఈ మహోత్సవం విజయవంతంగా పూర్తయ్యింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రావంతి కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మకు బాలయ్య విచ్చేశారు. ఈ సందర్భంగా వారు పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కార్పొరేటర్ భూక్య సుమన్ నాయక్ మాట్లాడుతూ.. డివిజన్ ప్రజలందరూ అమ్మవారి ఆశిస్సులతో సుఖః సంతోషలతో ఉండాలని కోరుకున్నారు. ఈ ఉత్సవాన్ని విజయవంతం చేయడంలో ఈస్ట్ బాలాజీ హిల్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు చైర్మన్ వెలుగొండయ్య, ప్రెసిడెంట్ చంద్రం గౌడ్, వైస్ ప్రెసిడెంట్ సోమ మధుసూదన్, జనరల్ సెక్రెటరీ రఘునాయక్, ట్రెజరర్ అంజయ్య గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుబ్బారావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగన్ రావులు కీలక పాత్ర పోషించారని తెలిపారు. భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించి, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. పూజా కార్యక్రమాలు, అభిషేకం, మరియు తీర్థ ప్రసాద వితరణ పద్ధతిగా నిర్వహించినట్లు తెలిపారు. ఈ మహోత్సవం అందరిలో భక్తి భావం పెంపొందించిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుగుణ బాలయ్య, మోదుగు లావణ్య శేఖర్ రెడ్డి, కొత్త చందర్ గౌడ్, శేషం వెంకటేశం, కృపా సాగర్, గుర్రాల వెంకటేష్, బొమ్మక కళ్యాణ్, కో ఆప్షన్ మేంబర్ బ్రహ్మన్న, కాలనీవాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రిపోర్టర్స్ కావలెను
V3 NEWS
తెలుగు దినపత్రిక విశ్వంభర అక్షరం సాక్షిగా...
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లాల వారిగా
V3 న్యూస్ ఛానల్ & విశ్వంభర తెలుగు దిన పత్రికలో
పనిచేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు, మండల రిపోర్టర్స్,
కెమెరామెన్స్, సబ్-ఎడిటర్లు, మార్కెటింగ్ ఎక్జిక్యూటివ్స్ కావలెను.
Wanted Reporters & Marketing Executives
Contact: 9441222429 | 8885402108

PMC By
TATA PROJECTS
Marketed By
South Icon Group
Your Trust Our Legacy
RICHMOND
LIVING SPACES
at ISNAPUR, (Patancheruvu)
COMING SOON....
A life worthy to be called
Your Life



Project Highlights
Grand Club House | Half Basketball Court | Tennis Court | Badminton Court
Infinity Swimming Pool | Party Lawn | Kids Play Area | Business Lounge
Spa And Saloon | Super Market | ATM Centre | Gym | Conference Rooms
Banquet Hall | Jogging Track | Cricket Net | Open Amphitheater | Traffic Free Podium
Reading Lounge | Box Cricket | Creche Area For Kids | Squah Court
Skating Rink | Guest Rooms | Pool View Sundeck
For Offers and more details Contact
9652167668

V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# విశ్వంభర

అక్షరం సాక్షిగా..

సోమవారం
16-12-2024

సంపుటి : 01 | సంచిక : 224 | పేజీలు : 12 | వెల : 5/- తెలంగాణ / ఆంధ్రప్రదేశ్




డా॥ కాచం సత్యనారాయణ CMD

## రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

సభ ముందుకు రెండు బిల్లులు

ప్రవేశపెట్టనున్న సీఎం రేవంత్‌రెడ్డి



5

## తెలంగాణలో ప్రారంభమైన గ్రూప్-2 పరీక్షలు

- బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కేంద్రాన్ని పరిశీలించిన టీజీపీఎస్సీ ఛైర్మన్
- చాలా ఏళ్ల తరువాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నాం
- అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేశాం
- ఫలితాలు త్వరలోనే ఇస్తాం: బుర్రా వెంకటేశం



5

జమిలి ఎన్నికల బిల్లుపై కేంద్రం చివరి నిమిషంలో వెనక్కి తగ్గిందా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. సోమవారం లోక్‌సభలో బిల్లును ప్రవేశపెట్టి.. ఆమోదింప చేసేందుకు మోదీ ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. అందులోభాగంగా లోక్‌సభ బిజినెస్‌లో సైతం సదరు బిల్లుతోపాటు మరో బిల్లు ఆమోదింప చేసుకొనేందుకు కేంద్రం పొందుపరిచింది. కానీ చివరి నిమిషంలో లోక్‌సభ బిజినెస్‌లో నుంచి ఆ రెండు బిల్లులను తొలగించింది. దీనిపై పలు సందేహాలు వ్యక్తమవుతోన్నాయి.



# జమిలి బిల్లుపై సందిగ్ధత

### బిల్లులపై పునరాలోచనలో కేంద్రం!

నేడు లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకురావడానికి తొలుత సిద్ధమైన కేంద్రం

ఆమేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపరిచారు

చివరి నిమిషంలో లోక్‌సభ బిజినెస్‌లో నుంచి ఆ రెండు బిల్లుల తొలగింపు

**ఢిల్లీ:** జమిలి ఎన్నికల బిల్లుల పై కేంద్రం పునరాలోచనలో పడినట్లు కనిపిస్తోంది. తాజాగా లోక్‌సభ బిజినెస్ జాబితా నుంచి రెండు బిల్లులను తొలగించారు. తొలుత ఈ నెల 16న లోక్‌సభ ముందుకు బిల్లులు తీసుకురావడానికి కేంద్రం సిద్ధమైంది. ఆమేరకు లోక్‌సభ బిజినెస్ జాబితాలో కూడా పొందుపరిచారు. కేంద్ర మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ బిల్లు పెడతారని కేంద్రం పేర్కొంది. కానీ.. తాజాగా రివైజ్డ్ చేసిన లోక్‌సభ బిజినెస్‌లో జమిలి ఎన్నికల బిల్లులు లేవు. ఈ నెల 20తో పార్లమెంటు సమావేశాలు ముగియనున్నాయి. తాజా పరిణామాలు నేపథ్యంలో.. శుక్రవారంతో ముగిసే శీతాకాల సమావేశాల్లో బిల్లులు పెట్టడంపై సందిగ్ధత నెలకొంది. లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు జమిలి ఎన్నికల అమలు కోసం రాజ్యాంగంలో కొత్తగా 82ఎ అధికరణాన్ని చేర్చాల్సి ఉంటుంది. పార్లమెంటు పదవీ కాలంలో మార్పు కోసం..అధికరణం 83ని, అసెంబ్లీల పదవీ కాలం సవరణకు..అధికరణం 172ని, ఎన్నికల నిబంధనల రూపకల్పన కోసం పార్లమెంటుకు అధికారం కల్పించే.. అధికరణం 327ని సవరించాల్సి ఉంటుంది.

మిగతా10లో...



## కేసులకు భయపడే ప్రసక్తే లేదు

- ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తినిచ్చింది.. ధైర్యాన్ని నింపింది
- ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఆ తల్లినే తాము ప్రతిష్టించుకుంటాం
- బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తాం
- జగిత్యాలలో ఉద్యమతల్లి విగ్రహ ప్రతిష్టాపనకు కవిత భూమిపూజ

5

## రెండవ రోజూ అరుణ శోభితం

- ముగిసిన 50వసంతాల అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య సభలు
- ప్రతినిధుల సభలో "సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడిని నివారించడం ఎలా "? అనే అంశంపై మాట్లాడిన వక్తలు



10



5

## బిగ్ బాస్ -8 విజేత నిఖిల్!

- రన్నరప్‌గా గౌతం
- ఫినాలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్లోబల్ స్టార్ రాం చరణ్..
- విజేతకు ట్రోఫీతోపాటు రూ.54 లక్షల నగదు బహుమతి, మారుతి సుజుకి డిజైర్ కారు అందజేత

## తిరోగమనం దిశగా తెలంగాణ

- కేసీఆర్ పాలనలో పదేళ్లపాటు అద్భుతంగా పురోగమించింది
- నేడు అనుభవరాహిత్యం, అసమర్థ, అవినీతి పాలనతో వెనుకబడుతోంది
- రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు రవాణా శాఖ ఆదాయం తగ్గుదల అద్దంపడుతోంది
- ఎక్స్ వేదికగా కేటీఆర్

5





## భారతీయులను ఒక్కటిగా చేసేది మన రాజ్యాంగమే

5

- కాపాడు కోవడం మనందరి కర్తవ్యం
- కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే
- బీజేపీ ధ్వంసం చేస్తోంది
- రాజ్యాంగ లక్ష్యాలను కాపాడాలి
- సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు

## రేవతి కుటుంబానికి అండగా వైశ్య సమాజం

- బాధితున్ని పరామర్శించే బాధ్యత సినీ ప్రముఖులకు లేదా?
- వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త
- సంధ్య థియేటర్ ఘటనలో మృతిచెందిన రేవతి భర్తను పరామర్శించిన డా.కాచం



**విశ్వంభర, హైదరాబాద్:** సంధ్య థియేటర్లో పుష్ప- 2ప్రీమియర్ షో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన రేవతి కుటుంబానికి వైశ్యవికాస వేదిక, వైశ్య సమాజంఅండగా ఉంటుందని వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త అన్నారు. అదే ప్రమాదంలో రేవతి కుమారుడు శ్రీతేజ కూడా కిమ్స్ ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్న అతన్ని పరామర్శించి, రేవతి భర్త మొగుదంపల్లి భాస్కర్ గుప్త కు ధైర్యం చెప్పారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట ఘటనలో మృతిచెందిన రేవతి భర్తను పరామర్శించేందుకు ఇప్పటి వరకు సినీ ప్రముఖులు, ప్రజాప్రతినిధులు రాకపోవడం బాధాకరమన్నారు.ఒక మనిషి ప్రాణం ఖరీదు రూ.25లక్షలా అని అన్నారు. ఒక్క రోజు అల్లు అర్జున్ అరెస్టు అయి జైల్ లో ఉంటే సినీ పరిశ్రమ మొత్తం కదిలి వచ్చి ఆయన్ను పరామర్శిందని, రేవతి కుటుంబాన్ని పరామర్శించేందుకు పరిశ్రమ పెద్దలకు మనస్సు రాలేదు అన్నారు. ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఆ కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి, అల్లు అర్జున్ పంచాయితీలాగా ఉందే తప్ప మానవత్వం మరిచిపోయి రేవతి కుటుంబాన్ని పరామర్శించే సమయం లేదని మండిపడ్డారు. బాలల హక్కుల కమిషన్‌తో చర్చించి అల్లు అర్జున్ పై చర్యలు తీసుకునే విధంగా చొరవ చూపుతామని అన్నారు.

## మహారాష్ట్ర కేబినెట్ విస్తరణ



- 39 మంది ప్రమాణం!
- 20 బీజేపీకి, 13 శివసేన, 10 ఎన్‌సీపీకి మంత్రి పదవుల కేటాయింపు
- 33ఏళ్ల తర్వాత ప్రమాణ స్వీకారానికి వేదికపై నాగ్‌పూర్ రాజ్‌భవన్

5

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి



## భారత్‌కు చేరుకున్న శ్రీలంక అధ్యక్షుడు

- బాధ్యతలు చేపట్టిన తర్వాత మనదేశంలో తొలిసారి ద్వైపాక్షిక పర్యటన
- మూడురోజుల పాటు కొనసాగనున్న పర్యటన
- రాష్ట్రపతి, ప్రధానితో భేటీకానున్న అనుర కుమార దిసనాయకే
- ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, సముద్ర భద్రతా సహకారంపై చర్చించే అవకాశం

5



## నేటి చికెన్ ధరలు

| ఫామ్ ధర | రిటైల్ |
|---|---|
| ₹ 101 | ₹ 123 |
| స్కిన్ | స్కిన్ లెస్ |
| ₹ 178 | ₹ 203 |

# నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12వేలు

ఈనెల 28 నుంచి అమల్లోకి మరో పథకం

సంక్రాంతి నుంచి రైతు భరోసా డబ్బులు అందజేస్తాం

పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదు

ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే వారికి తెలుసు

ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



**విశ్వంభర, ఖమ్మం:** భూమిలేని పేద కూలీలకు కాంగ్రెస్ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తామన్న హామీని ఈనెల 28 నుంచి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మీడియాతో మాట్లాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం రోజు

మిగతా5లో...

# సంప్రదాయాలకు ప్రతిరూపం.. ధనుర్మాసం!

“

**తెలుగు మాసాలలో కార్తీకం ఎంతో పుణ్య మాసం అయితే ఆ తర్వాత వచ్చే మార్గశిర మాసం ఎంతో పవిత్రమైంది. కార్తీకమాసంలో శివారాధనతో ఆలయాలు మారుమోగితే, ధనుర్మాసంలో వైష్ణవారాధనతో ఆలయాలు సూర్యోదయానికి ముందు నుండే మారుమోగుతాయి. అర్చన జరుగుతాయి. ఈ నెల రోజులపాటు వైష్ణవ ఆలయాల్లో తిరుప్పావైలు నిర్వహస్తూ చివరి రోజు మకర సంక్రాం తి ముందు రోజైన భోగి నాడు గోదా రంగనాధుల కళ్యాణం నిర్వహిస్తారు. కార్తీకమాసంలో బిల్వపత్రాలకు ఎంత ప్రాముఖ్యత ఉంటుం దో ధనుర్మాసంలో తులసీదళాలకు అంత ప్రాముఖ్యత ఉంటుంది.**

**సంప్రదాయాలకు ప్రతిరూపంగా నిలిచిన ధనుర్మాసంలో ప్రతి ఇంటి ఆడపడుచు తమ తమ ముంగిళ్లను అందమైన రంగవ ల్లులతో అలంకరిస్తారు. గ్రామీణులైతే ఈ సమయాన్ని నెల పట్టడం అంటారు. చిన్న పిల్లలు, వివాహం కాని యువతులు గొబ్బెమ్మలను పెట్టి ప్రత్యేక పూజలు నిర్వహించి సంప్రదాయ గీతాలు ఆలపిస్తారు.**





మార్గశిరంలో పౌర్ణమి మరుసటి రోజు నుంచి ధనుర్మాసం అంటారు. సూర్యుడు ధనుర్ రాశిలోకి ప్రవేశించే మాసం కనుక ధనుర్మాసం. ఇది శ్రీమహావిష్ణువుకు ప్రీతికరమైన మాసం. శ్రీ రంగనాథుని భక్తురాలు గోదాదేవి రోజుకొక భక్తి గీతం పాడుతూ చివరి రోజున స్వామిలో ఐక్యమయింది కూడా ఈ మాసంలోనే. శ్రీకృష్ణుని వివాహం చేసుకోవాలనుకున్న రుక్మిణీదేవి కాత్యాయనీ వ్రతం చేసింది ఈ మాసంలోనే. పార్వతీదేవి శివుని కోసం చేసిన తపస్సు ఫలించి కళ్యాణం జరిగింది ధనుర్మాసంలోనే. వైష్ణవులు ఈ నెల రోజుల పాటు ధనుర్మాస వ్రతాన్ని ఆచరిస్తారు. ఈ మాసంలో శివాలయాలలో తిరువెంబావై.... వైష్ణవాలయాలలో తిరుప్పావై గానం చేస్తారు. తిరుప్పావై మహావిష్ణువుని కీర్తిస్తే, తిరువెంబావై శివుని కీర్తిస్తుంది. ఈ మాసంలో నియమ నిష్ఠలతో వ్రతాలు ఉపవాసాలు చేస్తే శ్రీమహావిష్ణువు విశేష ఫలితాలను ఇస్తాడు.

**ధనుర్మాసము విశిష్టమైన మాసం**

కాలాన్ని కొలిచేందుకు మనం అనేక కొలమానాల్ని వాడతాము. వాటిలో చాంద్రమాన, సౌరమానాలు ముఖ్యమైనవి. చంద్రుడు ఏ నక్షత్రంలో ఉంటే దానిని బట్టి చాంద్రమానం లెక్కిస్తారు. సూర్యుడు ఒక్కో రాశిని దాటడాన్ని బట్టి సౌరమానాన్ని లెక్కిస్తారు. సూర్యుడుప్రవేశించిన సమయాన్ని సంక్రమణం అంటారు ఆయా రాశులలో సూర్యుడు సంచరించే కాలమును సౌరమాసం అంటారు. అట్లాగే కర్కాటకంలో సూర్యుడు ప్రవేశించే సమయము



కర్కాటక సంక్రమణం అంటారు . అదేవిధముగా కర్కాటకరాశిలో సూర్యుడు సంచరిచే కాలము కర్కాటకమాసము అంటారు.ధనస్సురాశిలో ప్రవేశించిన సమయం ధనుస్సంక్రమణం కాగా ధనస్సులో సూర్యుడుండే కాలము ధనుర్మాసము అంటారు. మానవులకు ఒకసంవత్సరం దేవతలకు ఒకరోజు అంటారు. ఈలెక్కన ఉత్తరాయణం రాత్రి, దక్షిణాయనం పగలుగా భావించబడుతోంది. సూర్యుడు కర్కటకరాశిలో ప్రవేశించుట కర్కాటక సంక్రమణం అంటారు. అక్కడనుండి దక్షిణాయనం ప్రారంభం. అనగా ... ఇది రాత్రి కాలం మకరరాశిలో ప్రవేశించు సమయం మకరసంక్రమణం ఇక్కడినుండి ఉత్తరాయణం . అనగా ... పగలుగా భావన. ఇలా భావిచినప్పుడు దక్షిణాయనమునకు చివరిది ఉత్తరాయణమునకు ముందుది ఐన ధనుర్మాసం ప్రాతఃకాలమువలె పవిత్రమైనది ... సాత్వికమైన ఆరాధనలకు ప్రధానమైనది . కనుక సత్వగుణ ప్రధానమైన విష్ణువును ఈనెలలో ఆరాధిస్తారు ... ఈ నెల విష్ణుమూర్తికి ప్రీతికరమైనది. గోదాదేవి కథ ఈ మాసమునకు సంబంధించినదే. సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించడాన్ని 'పండుగ నెలపట్టడం' అనికూడా అంటారు. ఈ నెల రోజులూ ఇంటి ముందు పండుగ హడావుడిని గుర్తు చేస్తూ నాలుగు వీధుల చిహ్నంగా ముగ్గును తీర్చిదిద్దుతారు. అయితే ఈ ధనుర్మాసం సౌరమానానికి సంబంధించింది. చాంద్రమానానికి గుర్తుగా ఈ ముగ్గు మధ్యలో చంద్రుని తీర్చిదిద్దుతారు.

**ధనుర్మాస విశిష్టత**

ధనుర్మాసం వచ్చిందంటే.. ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుంది. విష్ణుమూర్తికి ప్రీతికరమైన మాసం కావడం వల్ల వైష్ణవులు ధనుర్మాస వ్రతం ఆచరిస్తారు. గోదాదేవి ధనుర్మాసమంతా విష్ణు వ్రతం చేపట్టి, స్వామిని కీర్తించింది. సూర్యాలయాలు, వైష్ణవాలయాలు సందర్శించడం చాలా మంచిది.

**గోదా రంగనాధుల కళ్యాణం...**

ధనుర్మాసం విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసం. ఈ నెల రోజుల పాటు గోదా దేవి మార్గశిర వ్రతం పేరుతో విష్ణువును కీర్తించిందని ప్రతీక. భక్తి మార్గంలో తిరుప్పావై స్మరిస్తూ విష్ణుమూర్తి పాదపద్మాలు అందుకోవడంతో ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి రంగనాథుల కళ్యాణం నిర్వహస్తారు.

**ధనుర్మాసం అంటే దివ్య ప్రార్థనకు అనువైన మాసమని అర్థం.**

ధనుర్మానం ఆధ్యాత్మిక ప్రయోజనాలు కలిగిన నెల. ఈ నెలకు కూడా చాలా ప్రత్యేకత ఉంది. ధనుర్మాసమంతా.. ఉదయం, సాయంత్రం ఇల్లు శుభ్రం చేసి. దీపారాధన చేయడం వల్ల మహాలక్ష్మి కరుణా, కటాక్షాలు సిద్ధిస్తాయి. ధనుర్మానం విష్ణువికి చాలా ప్రత్యేకమైనది. తిరుమలలో ధనుర్మాసం నెలరోజులు... సుప్రభాతం బదులు తిరుప్పావై గానం చేస్తారు. సహస్రనామార్చనలు తులసీదళాలకు బదులు బిల్వపత్రాలను ఉపయోగిస్తారు. ధనుర్మాసంలో ఉదయం, సాయంత్రం దీపారాధన చేయడం వల్ల లక్ష్మీదేవి అనుగ్రహంతో పాటు, దరిద్రం దూరమవుతుంది. ఈ నెలలో ప్రతి రోజు బ్రహ్మ ముహూర్తంలో పారాయణం చేసిన వారు దైవానుగ్రహానికి పాత్రులవుతారని ప్రతీతి. సాక్షాత్తు భూదేవి అవతారమైన అండాళ్ రచించిన దివ్య ప్రబంధమే తిరుప్పావై. ద్రావిడ భాషలో తిరు అనగా పవిత్రం, పావై అనగా వ్రతం అని అర్థం. వేదాలు, ఉపనిషత్తుల సారమే తిరుప్పావై అని హిందూ పురణాల్లో పేర్కొన్నారు.ఈ మాసంలో ధనుర్మాస వ్రతం చేయడం వల్ల ఇహలోక సుఖాలు, పరలోక మోక్షం పొందుతారనీ,ఆత్మపరమాత్మను చేరడానికి ఉపకరించేదే ధనుర్మాస వ్రతమని, ప్రాచీన కాలం నుంచి భారతీయులందరూ ఈ వత్రాన్ని ఆచరిస్తున్నారు.మార్గశిర మాసంలోనే శ్రీవ్రతం చేయాలి. ఎందుకంటే.. మార్గం అంటే దారి లేక ఉపాయం. శీర్షం అంటే శిరం లాగా ప్రధానమైంది. మార్గశీర్షం అంటే భగవత్ ప్రాప్తిని కలిగించే శ్రేష్ఠమైన మార్గం. ఉపనిషత్ సిద్ధాంతాన్ని అనుసరించి- ప్రాప్తి భగవంతుడే, ప్రాప్తించేది భగవంతమే. ఈ నమ్మకాన్ని పెంపొందించే వ్రతమే ధనుర్మాస వ్రతం. ఉపనిషద్ భాషలో ధనస్సు అంటే ప్రణవం. అది పరమాత్ముని ఉనికిని తెలియజేసే నాదం. నాదం సామవేద సారం నాదంతో, ధనుర్మాసంలో గోదాదేవి తన పాశురాలను గానం చేసి దైవాన్ని చేరింది. శ్రీకృష్ణుని ధనుర్మాసం నెలరోజులు తులసి మాల సమర్పించే యువతులకు నచ్చినవారినితో వివాహం జరుగుతుందని,పెళ్లికాని అమ్మాయిలు ఇంటి ముందు ముగ్గులు, గొబ్బిళ్లతో పూజలు చేయటం వల్ల తాము కోరిన వరుడు లభిస్తాడు. ఇంటి ముందు ముగ్గులు వేసి గొబ్బెమ్మలు పెట్టి వాటిని బియ్యంపిండి, పసుపు, కుంకుమ, పూలతో అలంకరించి పూజిస్తారు. లక్ష్మి రూపంలో ఉన్న గొబ్బెమ్మలను పూజించడం వల్ల మంచి జరుగుతుంది.

**ప్రసాదం ప్రత్యేకతలు...**

ఈ ధనుర్మాసంలో వైష్ణవ ఆలయాల్లో పంపిణీ చేసే ప్రసాదం ప్రత్యేకమే కాకుండా ఆరోగ్యపరంగా ఎంతో ఉపయోగపడుతుంది. మొదటి 15 రోజులు మిరియాలతో కూడిన పులగం, కట్టు పొంగలి నైవేద్యం పెడితే, మిగిలిన 15 రోజులు దద్దోజనం నైవేద్యంగా సమర్పి స్తారు. ఇలా నైవేద్యాలు సమర్పించడంలో ఆరోగ్య రహస్యం కూడా దాగి ఉంది. శీతాకాలంలో కడుపులో ఉన్న జఠరాగ్ని పెరిగి ఆకలి ఎక్కువవుతుంది. ఈ సమయంలో సాత్విక ఆహారం తీసుకోవడం వల్ల శరీరానికి ఎంతో మేలు చేస్తుంది. ముఖ్యంగా మిరియాలు కూ డిన ప్రసాదం తీసుకోవడం వల్ల గొంతులో పేరుకొని పోయిన కఫం తగ్గుతుంది. ఇలాంటి సాత్విక ఆహారం తీసుకోవడం వల్ల సత్వగు ణం అలవడుతుంది.

**జానపదాలకు జీవం పొసే ధనుర్మాసం...**

నేటి హటెక్ ప్రపంచంలో మల్టి చానల్స్ మాయాజాలానికి ఆ కర్షితులవుతున్న గ్రామీణ ప్రజలుసైతంపాశ్చాత్య సంప్రదాయపు మోజులోపడి తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టే జానపద కళారూపాలను పట్టించుకోవడం లేదు. దీంతో జానపద కళారూపాలు అంతరించిపోయే పరిస్థితికి చేరుకున్నాయి. అయితే ఈ ధనుర్మాసం జానపద రూపాలకు జీవం పోస్తుండటంతో, ఇంకా అక్కడక్కడ మిగిలి ఉన్న కళాకారులు భారంగా కొనసాగిస్తున్న తమ జీవితాలలో కాస్తంత వెలుగులు నింపుకునేందుకు ఈ ధనుర్మా సంలో ప్రత్యక్షమవుతున్నారు. ముఖ్యంగా గంగిరెద్దుల నిర్వాహకు లు, హరిదాసులు ఈ నెల రోజులపాటు కనిపిస్తూ సాంప్రదాయాల ను పరిక్షిస్తున్నారు. అయితే గతంలో మాదిరిగా హరిదాసులు, నడ వకుండా, కాలాను గుణంగా ఊరూరా మోటారు సైకిళ్లపై తిరుగు తూ సాంప్రదాయాన్ని మాత్రం పరిరక్షిస్తున్నారు. ఇంకా జంగమ దేవరులు, బుడబడక్కుల వాళ్ళు,పిట్టల దొరలు, సాతానులు, కూ డా ఈ ధనుర్మాసంలోనే కనబడతారు.



- కావ్యసుధ
హయత్ నగర్
9247313488

---

# భారత యుద్ధవీరుల పరాక్రమానికి గుర్తు
# విజయ్ దివస్

## డిసెంబర్ 16 వస్తే చాలు పాక్ ఉలిక్కిపడుతుంది
## భారత సైన్యం సత్తా చూపించడంతో 93వేలమంది పాక్ సైనికుల లొంగుబాటు





1971 డిసెంబర్ 16న భారత్ బంగ్లాదేశ్‌కు విమోచనం కల్పించింది. నాటి యుద్ధంలో పాకిస్థాన్‌ను చిత్తుగా ఓడించి సత్తా చాటింది. భారత యుద్ధవీరుల పరాక్రమానికి గుర్తుగా ప్రతి ఏడాది డిసెంబర్ 16ను విజయ్ దివస్‌గా జరుపుకుంటున్నాం.

డిసెంబర్ 4న ప్రారంభమైన ఈ యుద్ధం జరిగింది కేవలం 13 రోజులే. డిసెంబర్ 16న ముగిసింది. ఏకకాలంలో తూర్పు, పశ్చిమ ఫ్రాంటియర్లలో భారత్ తన ఆధిక్యతను చాటింది. పాకిస్థాన్ ఈస్టర్న్ కమాండ్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ ఏఏకే నియాజీ తన 93 వేల మంది పాక్ సైనికులతో కలిసి భారత ఈస్టర్న్ కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ జగ్జిత్ సింగ్ అరోరా ఎదుట బేషరతుగా లొంగిపోయారు. రెండో ప్రపంచ యుద్ధం తర్వాత ఇంత పెద్ద సంఖ్యలో సైనికులు లొంగిపోవడం ఇదే ప్రథమం. ఫీల్డ్ మార్షల్ మానెక్‌షా తన వ్యూహాలతో విజయంలో కీలక పాత్ర పోషించారు. నాటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ బంగ్లాదేశ్ విమోచనలో కీలక పాత్ర పోషించారు.

1947లో భారత్-పాకిస్థాన్‌లు విడిపోయాయి. అయితే ప్రస్తుతం పాకిస్థాన్ ఉన్న ప్రాంతంతో పాటు ప్రస్తుతం బంగ్లాదేశ్ ఉన్న ప్రాంతం (తూర్పు పాకిస్థాన్) కూడా పాక్‌లో భాగంగా ఉండేవి. ప్రస్తుతం పాకిస్థాన్ ఉన్న ప్రాంతం నుంచే తూర్పు పాకిస్థాన్‌లో పాలన సాగేది. రెండు ప్రాంతాల మధ్య భౌగోళికంగా దూరం ఎక్కువగా ఉండేది. తొలి నుంచే సమస్యలు తీవ్రంగా ఉండేవి. ఇస్లామాబాద్ మాటే చెల్లుబాటు అయ్యేది. పాలనలో ముఖ్యమైన స్థానాల్లో అధికారులంతా ఇస్లామాబాద్ నుంచే నియమితులయ్యేవారు. ఢాకాను పట్టించుకోలేదు. పైగా బెంగాలీ భాష మాట్లాడే తూర్పు పాకిస్థాన్ ప్రజలపై ఉర్దూను అధికారిక భాషగా బలవంతంగా ప్రకటించారు. దీంతో ప్రజలు రగిలిపోయారు. ఆ సమయంలో అవామీలీగ్ స్థాపించిన షేక్ ముజిబీర్ రహమాన్ ( బంగ్లాదేశ్ ప్రస్తుత ప్రధాని షేక్ హసీనా తండ్రి) ప్రజా నాయకుడిగా గుర్తింపు తెచ్చుకున్నారు. ఎన్నికల్లో 162 స్థానాలకు గాను 160 స్థానాల్లో విజయం సాధించారు. పశ్చిమ పాకిస్థాన్‌లో జరిగిన ఎన్నికల్లో జుల్ఫికర్ అలీ భుట్టో 138 స్థానాలకు గాను 81 స్థానాల్లో మాత్రమే గెలిచారు. 1971 మార్చ్ 25న తూర్పు, పశ్చిమ పాకిస్థాన్‌కు ముజిబీర్ రహమాన్‌ను ప్రధానిగా ప్రకటించాల్సింది పోయి పాక్ సైన్యం ప్రజలపై అరాచకాలు ముమ్మరం చేసింది. తూర్పు పాకిస్థాన్‌లో ఉన్న హిందువులపైన, మైనార్టీలపైన పాక్ సైన్యం అరాచకాలు పెరిగిపోయాయి. మూడు నుంచి ఐదు లక్షల మంది పౌరులు పాక్ సైన్యం అరాచకాలకు బలైపోయారు. బంగ్లాదేశ్ అధికారిక లెక్కల ప్రకారం పాక్ సైన్యం అరాచకాలతో 30 లక్షల మంది చనిపోయారు. కనీసం కోటి మంది ప్రజలు బాధితులుగా మారి తూర్పు పాకిస్థాన్ నుంచి భారత్‌కు శరణార్ధులుగా వచ్చారు. ఆ సమయంలో ప్రధాని ఇందిర తూర్పు పాకిస్థాన్‌కు మద్దతుగా నిలిచారు.

తూర్పు పాకిస్థాన్‌కు ఇందిర మద్దతు ఇవ్వడాన్ని జీర్ణించుకోలేని పాకిస్థాన్ డిసెంబర్ 3న భారత్‌లోని 11 ఎయిర్‌బేస్‌లపై పాకిస్థాన్ వైమానిక దాడులకు పాల్పడింది. అమృత్‌సర్, పఠాన్‌కోట్, శ్రీనగర్, అవంతిపుర, అంబాలా, సిర్సా, ఆగ్రా తదితర ప్రాంతాల్లో వైమానిక స్థావరాలపై పాక్ విమానాలు బాంబుల వర్షం కురిపించాయి. దీంతో డిసెంబర్ 4న పాకిస్థాన్‌పై భారత్ యుద్ధం ప్రకటించింది. ఆర్మీ చీఫ్ జనరల్ మానెక్‌షా భారత సైన్యానికి నేతృత్వం వహించారు. భారత్‌లోని మూడు సైనిక విభాగాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్) ఏకమై పోరాడి విజయం సాధించాయి.

డిసెంబర్ ఆరున బంగ్లాదేశ్‌ను భారత్ స్వతంత్ర దేశంగా గుర్తించింది. రెండు రోజుల తర్వాత భారత నేవీ కరాచీపై దాడి చేసింది. డిసెంబర్ 12 నుంచి 16 వరకూ భారత బలగాలు ఢాకాలోకి దూసుకుపోయాయి. సంపూర్ణ విజయం సాధించాయి.

నాటి యుద్ధంలో 3,800 మంది భారత్, పాక్ సైనికులు చనిపోయారు. 9851 మంది గాయపడ్డారు. లొంగిపోయిన 93 వేల మంది పాక్ సైనికులను షిమ్లా ఒప్పందంతో భారత్ వదిలిపెట్టింది. అయితే 93 వేల మంది పాక్ సైనికుల విడుదలకు కశ్మీర్ విషయంతో ముడిపెట్టి ఉంటే ఈ రోజున అక్కడ రావణకాష్టం ఉండేది కాదని, పూర్తి స్థాయిలో శాంతి నెలకొనేదని అంతర్జాతీయ పరిశీలకులుఅభిప్రాయపడుతుంటారు.

# తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ కన్నుమూత

**దిల్లీః** ప్రఖ్యాత తబలా విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ (73) కన్నుమూశారు.రక్తపోటు సంబంధిత సమస్యలతో బాధపడుతున్న ఆయన ఆదివారం ఉదయం శాన్ ఫ్రాన్సిస్కోలోని ఆసుపత్రిలో చేరారు. చికిత్స పొందుతుండగానే ఆరోగ్యం విషమించడంతో తుదిశ్వాస విడిచారు. తబలా మ్యాస్ట్రోగా ప్రఖ్యాతిగాంచిన జాకీర్ హుస్సేన్ 1951 మార్చి 9న ముంబయిలో జన్మించారు. ప్రముఖ తబలా వాయిద్యకారుడు అల్లారఖా పెద్ద కుమారుడైన జాకీర్‌హుస్సేన్ చిన్నప్పటి నుంచే తండ్రి బాటలో నడిచారు. ఈ క్రమంలో హిందుస్థానీ క్లాసికల్ మ్యూజిక్, జాజ్ ఫ్యూజన్‌లో నైపుణ్యం సాధించి తనదైన ముద్ర వేశారు. 1990లో సంగీత్‌నాటక అకాడమీ అవార్డు, 2009లో గ్రామీ పురస్కారం అందుకున్నారు. 1988లో పద్మశ్రీ, 2002లో పద్మభూషణ్, 2023లో పద్మవిభూషణ్‌తో కేంద్ర ప్రభుత్వం ఆయన్ను గౌరవించింది. జాకీర్ హుస్సేన్ భారత్‌తోపాటు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్నారు. మొత్తంగా ఐదు గ్రామీ అవార్డులు గెలుచుకున్న ఆయన.. ఈ ఏడాది ప్రారంభంలో 66వ గ్రామీ అవార్డుల్లో మూడింటిని కైవసం చేసుకున్నారు. ఆరు దశాబ్దాల పాటు సాగిన సంగీత ప్రయాణంలో.. మన దేశంతోపాటు ఎంతో మంది అంతర్జాతీయ కళాకారులతో కలిసి పనిచేశారు.



**'మీ రిథమ్స్ కేవలం సంగీతం కాదు.. సంస్కృతుల్ని ఏకం చేసే హృదయ స్పందన': పవన్**

లెజెండరీ సంగీత విద్వాంసుడు జాకీర్ హుస్సేన్ అకాల మరణం పట్ల పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెట్టారు. జాకీర్ హుస్సేన్ మరణంపై ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. భారతీయ శాస్త్రీయ సంగీతానికి, అంతర్జాతీయ మ్యూజిక్‌కు వారధిగా నిలిచిన లెజెండరీ సంగీత విద్యాంసుడంటూ కొనియాడారు. ఆయన మరణం యావత్ భారతావనికి తీరని లోటన్నారు. జాకీర్ రిథమ్స్ కేవలం సంగీతం కాదు.. సంస్కృతులను ఏకం చేసే హృదయ స్పందనగా అభివర్ణించారు. 'మీ వారసత్వం సజీవంగా ఉంటుంది ఉస్తాద్ జీ' అని 'ఎక్స్'లో పేర్కొన్నారు. జాకీర్ హుస్సేన్ మరణం తనను తీవ్ర షాక్‌కు గురిచేసిందని బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆవేదన వ్యక్తం చేశారు. లెజెండరీ సంగీత విద్వాంసుడి మరణం భారత్‌కే కాదు.. యావత్ ప్రపంచానికే తీరని లోటన్నారు. ఆయన కుటుంబ సభ్యులు, అనుచరులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఉస్తాద్ జాకీర్ హుస్సేన్ మరణం పట్ల భారాస నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన సంగీతం ఎప్పటికీ హృదయాల్లో ప్రతిధ్వనిస్తుంటుందని పేర్కొన్నారు. జాకీర్ హుస్సేన్ మరణం సంగీత ప్రపంచానికి తీరని లోటన్నారు. జాకీర్ హుస్సేన్ మరణంపై యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. సంగీత ప్రపంచంలో ఆయన లేని లోటు భర్తీ చేయలేనిదన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. జాకీర్ హుస్సేన్ మరణవార్త తనను తీవ్రంగా బాధించిందని మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ అన్నారు. సంగీత ప్రపంచానికి ఈరోజు విషాదకరమైనదిగా పేర్కొన్నారు.

## భారతీయులను ఒక్కటిగా చేసేది మన రాజ్యాంగమే

**విశ్వంభర, హైదరాబాద్:** భారతీయులు విశ్వమానవులని, వారిని ఒక్కటిగా ఉంచగలిగింది మన రాజ్యాంగమేనని సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు అన్నారు. దానిని కాపాడు కోవడం మనందరి కర్తవ్యమని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ సీనియర్ నాయకుడు అక్షయ కుమార్‌దత్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి రాఘవులు ప్రధాన వక్తగా పాల్గొన్నారు. ''రాజ్యాంగంపై పార్లమెంటులో చర్చ జరుగుతున్న నేపథ్యంలో బీజేపీ, కాంగ్రెస్ పరస్పరం ఆరోపణలు చేసుకుంటున్నాయి. కాంగ్రెస్ రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడితే, బీజేపీ రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంది. ప్రపంచంలో ఎలక్టోరల్ డిక్టేటర్ షిప్ అనే కొత్త సంస్కృతి తెరపైకి వచ్చింది. ఒకే దేశం-ఒకే ఎన్నిక కూడా నియంతృత్వానికి దారి తీస్తుంది. రాజ్యాంగ లక్ష్యాలైన ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సమాఖ్య వాదం, సామాజిక న్యాయం, సామ్యవాదాన్ని కాపాడాలి'' అని రాఘవులు పేర్కొన్నారు. పెట్టుబడిదారీ సమాజంలో అసమానతలు పెరిగాయని ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థ పట్ల వ్యతిరేకత, సామ్యవాద భావనకు మద్దతు పెరుగుతోందని రాఘవులు తెలిపారు. అంతకుముందు దత్ చిత్రపటానికి ఆయన పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్, సిఐటీయూ ఉపాధ్యక్షులు ఎస్ వీరయ్య, టీఎస్ యుటిఎఫ్ సీనియర్ నాయకులు పి. మాణిక్ రెడ్డి, ఎం. నరహరి, సి. కమల కుమారి, రాష్ట్ర నాయకులు సింహాచలం, కొండలరావు, పౌరస్పందన వేదిక కార్యదర్శి రాథేశ్యామ్, పద్మశ్రీ, టీఎస్ యుటీఎఫ్ జిల్లాల నాయకులు పలువురు ఉపాధ్యాయులు, దత్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేపటి నుంచి తెలంగాణ అసెంబ్లీ

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణ శాసనసభలో పర్యాటక విధానంపై సోమవారం స్వల్పకాలిక చర్చ జరగనుంది. ఈనెల 9న మొదలైన సమావేశాలు రేపటికి వాయిదా పడ్డాయి. సోమవారం నుంచి సమావేశాలు తిరిగి కొనసాగనున్నాయి. సమావేశాలు ఎప్పటి వరకు కొనసాగించాలన్నది బీఏసీ సమావేశంలో నిర్ణయించనున్నారు.ఉదయం శాసనసభ ప్రారంభం కాగానే.. ఇటీవల మృతి చెంది మాజీ ఎమ్మెల్యేలకు సభ సంతాపం తెలపనుంది. అనంతరం ప్రశ్నోత్తరాల కార్యక్రమం కొనసాగుతుంది. యంగ్ ఇండియా ఫిజికల్ ఎడ్యుకేషన్ అండ్ స్పోర్ట్స్ యూనివర్సిటీ-2024 బిల్లు, తెలంగాణ యూనివర్సిటీల అమెండ్‌మెంట్ బిల్లు-2024ను సీఎం రేవంత్‌రెడ్డి సభలో ప్రవేశ పెడతారు.

## తిరోగమనం దిశగా తెలంగాణ

**విశ్వంభర, హైదరాబాద్:** కాంగ్రెస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో తిరోగమనం చెందుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. పదేళ్లపాటు కేసీఆర్ పాలనలో అద్భుతంగా పురోగమించిన తెలంగాణ.. నేడు అనుభవ రాహిత్యం, అసమర్థ, అవినీతి పాలనలో అభివృద్ధిలో వెనకబడుతోందని విమర్శించారు. ఈమేరకు ఎక్స్‌లో ఆయన పోస్టు చేశారు. రాష్ట్ర ఆర్థిక అభివృద్ధికి రవాణా శాఖ ఆదాయాన్ని ఒక ప్రధాన సూచీగా పేర్కొన్న కేటీఆర్.. ప్రజల ఆర్థిక పరిస్థితులు బాగుంటే బైకులు, కార్లే కాదు ఇతర భారీ వాహనాల అమ్మకాలు జరుగుతాయన్నారు. వాహనాల రిజిస్ట్రేషన్లు వృద్ధిని చూపిస్తాయని, కానీ తెలంగాణలో రిజిస్ట్రేషన్లు తగ్గి ఆదాయానికి గండిపడుతోందని అన్నారు. పొరుగున ఉన్న ఐదు రాష్ట్రాలు ఈ ఏడాది రవాణాశాఖ ఆదాయంలో 8% నుంచి 32% వృద్ధి నమోదు చేశాయని, తెలంగాణ మాత్రం గతేడాది కంటే తక్కువ వృద్ధి నమోదు చేసిందని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ పనితీరుకు ఇది అద్దంపడుతోందని అన్నారు. పాలన గాలికొదిలేసి.. కక్ష సాధింపు చర్యలకే సమయాన్ని కేటాయించడం వల్లే అభివృద్ధిలో రాష్ట్రం వెనకబడుతోందని కేటీఆర్ ఆరోపించారు.

## తెలంగాణలో ప్రారంభమైన గ్రూప్-2 పరీక్షలు

**విశ్వంభర, హైదరాబాద్:** తెలంగాణలో గ్రూప్-2 పరీక్ష తొలి రోజు ప్రశాంతంగా ముగిసింది. ఉదయం జరిగిన పేపర్-1, మధ్యాహ్నం పేపర్-2 పరీక్షలకు రాష్ట్ర వ్యాప్తంగా 33 జిల్లాల నుంచి దాదాపు 46శాతానికి పైగా అభ్యర్థులు హాజరైనట్లు టీజీపీఎస్సీ వెల్లడించింది. పరీక్ష కేంద్రాల నుంచి సేకరించిన సమాచారం ఆధారంగా ఓ ప్రకటన విడుదల చేసింది.గ్రూప్-2 పరీక్షకు మొత్తంగా 5,51,855మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగా.. 74.96శాతం మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారని తెలిపింది. వీరిలో 2,57,981మంది (46.75శాతం) పేపర్- 1 పరీక్షకు హాజరు కాగా.. 2,55,490 (46.30శాతం) మంది పేపర్ -2కు హాజరైనట్లు టీజీపీఎస్సీ కార్యదర్శి తెలిపారు. ఒక్కోపేపర్‌కు 150 మార్కుల చొప్పున మొత్తం నాలుగు పేపర్లకు గ్రూప్ 2 పరీక్షలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.మరోవైపు, గ్రూప్-2 పరీక్షకు ఫోన్‌తో వచ్చిన అభ్యర్థిని అధికారులు పట్టుకున్న ఘటన వికారాబాద్‌లో వెలుగుచూసింది. లోదుస్తుల్లో సెల్‌ఫోన్ ఉంచినట్లు గుర్తించి స్వాధీనం చేసుకొన్న అధికారులు అతడిని పోలీసులకు అప్పగించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు.బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు. చాలా ఏళ్ల తరువాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని.. ఎలాంటి ఆందోళన చెందవద్దని తెలిపారు. ఫలితాలు త్వరలోనే ఇస్తామన్నారు.

## బిగ్ బాస్ -8 విజేత నిఖిల్!

**విశ్వంభర, హైదరాబాద్:** ప్రముఖ టాలీవుడ్ నటుడు అక్కినేని నాగార్జున వ్యాఖ్యాతగా వ్యవహరించిన బిగ్ బాస్ సీజన్-8 విజేతగా నిఖిల్ నిలవగా, రన్నరప్ గా గౌతం నిలిచాడు. ఆదివారం జరిగిన బిగ్ బాస్ ఫినాలే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన గ్లోబల్ స్టార్ రాం చరణ్.. విజేత నిఖిల్ కు ట్రోఫీతోపాటు రూ.54 లక్షల నగదు బహుమతి, మారుతి సుజుకి డిజైర్ కారు అందజేశారు. వంద రోజుల పాటు తెలుగు ప్రేక్షకులను ఆనందింపజేసిన బిగ్ బాస్- 8 కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో తమిళ సినీ నటుడు విజయ్ సేతుపతి కూడా పాల్గొన్నారు.

## కుడా ఛైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో అపశ్రుతి

**విశ్వంభర, కాకినాడ:** కుడా ఛైర్మన్ తుమ్మల బాబు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో అపశ్రుతి చోటు చేసుకుంది. పరిమితికి మించి స్టేజ్‌పైకి జనం చేరడంతో ఒక్కసారిగా అది కుప్పకూలింది. దీంతో స్టేజ్‌పై ఉన్న తెదేపా నేతలు చినరాజప్ప, యనమల రామకృష్ణుడు, జనసేన నేతలు పంతం నానాజీ, ఎమ్మెల్సీ హరిప్రసాద్ ఒక్కసారిగా కింద పడిపోయారు. వేదిక ఎత్తు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. ఈ ఘటన తర్వాత యథావిధిగా ప్రమాణ స్వీకారోత్సవం జరిగింది.



# మహారాష్ట్ర కేబినెట్ విస్తరణ

**ముంబయి:** మహారాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటైన పది రోజుల తర్వాత పూర్తిస్థాయిలో మంత్రివర్గ విస్తరణ జరిగింది. మహాయుతిలోని మూడు పార్టీలకు చెందిన పలువురు నేతలు మంత్రులుగా ప్రమాణం చేశారు. నాగ్‌పూర్‌లోని రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ వీరితో ప్రమాణం చేయించారు. ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ , ఉపముఖ్యమంత్రులు ఏక్‌నాథ్ శిందే , అజిత్ పవార్‌ల సమక్షంలో మూడు పార్టీలకు చెందిన పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బావాన్‌కులేతోపాటు రాధాకృష్ణ విఖే పాటిల్, చంద్రకాంత్ పాటిల్, గిరీశ్ మహాజన్, గణేశ్ నాయక్, మంగళ్‌ప్రభాత్ లోధా, జయ్‌కుమార్ రావల్, పంకజ ముండే, అతుల్ సావే, అశోక్ ఉయికే, ఆశిశ్ శేలార్, శివేంద్రసిన్హ భోసలే, జయ్‌కుమార్ గోరె మంత్రులుగా ప్రమాణం చేశారు. శివసేన నుంచి గులాబ్‌రావ్ పాటిల్, దాదా భూసే, సంజయ్ రాథోడ్, ఉదయ్ సామంత్, శంభూరాజ్ దేశాయ్, ఎన్సీపీ నుంచి ధనంజయ్ ముండే, హసన్ ముష్రిఫ్, దత్తత్రేయ భార్నే, అధితీ తాత్కరే, మానిక్‌రావ్ కొకాటే, నరహరి జిర్వాల్ తదితరులు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన వారిలో ఉన్నారు. మహారాష్ట్రలో వరుసగా రెండోసారి 'మహాయుతి' ప్రభుత్వం డిసెంబర్ 5నే కొలువుదీరింది. బీజేపీ శాసనసభాపక్ష నాయకుడు దేవేంద్ర ఫడణవీస్(54)..రాష్ట్ర 20వ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శివసేన అధినేత ఏక్‌నాథ్ శిందే, ఎన్సీపీ అగ్రనేత అజిత్ పవార్‌లకు ఉప ముఖ్యమంత్రుల హోదా కల్పించారు. ఫడణవీస్ మహారాష్ట్ర సీఎంగా మూడోసారి బాధ్యతలు చేపట్టగా.. డిప్యూటీ సీఎంగా అజిత్ పవార్ ఆరోసారి బాధ్యతలు చేపట్టడం గమనార్హం. ఇదిలాఉంటే, మహారాష్ట్ర మంత్రివర్గంలో గరిష్ఠంగా 43 మంది మంత్రులు ఉండవచ్చు. వీటిలో 20 బీజేపీకి, 13 శివసేన, 10 ఎన్సీపీకి కేటాయించినట్లు సమాచారం.



**33 ఏళ్లలో తొలిసారి..**

మంత్రుల ప్రమాణ స్వీకారానికి ఈసారి నాగ్‌పూర్‌లోని రాజ్‌భవన్ వేదికైంది. మహారాష్ట్ర శీతాకాల రాజధానిగా ఉన్న నాగ్‌పూర్‌లో 33 ఏళ్ల తర్వాత మళ్లీ ఈ కార్యక్రమం నిర్వహించడం గమనార్హం. 1991లో సుధాకర్‌రావు నాయక్ ప్రభుత్వ హయాంలో కేబినెట్ విస్తరణ కార్యక్రమం ఇక్కడ జరిగింది. జూన్ 25, 1991 నుంచి ఫిబ్రవరి 22, 1993 వరకు మహారాష్ట్ర సీఎంగా నాయక్ కొనసాగారు.

## భారత్‌కు చేరుకున్న శ్రీలంక అధ్యక్షుడు

**దిల్లీ:** మూడు రోజుల పర్యటనలో భాగంగా శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే భారత్ చేరుకున్నారు. ఆదివారం సాయంత్రం దిల్లీ చేరుకున్న ఆయనకు కేంద్ర సహాయ మంత్రి మురుగన్ స్వాగతం పలికారు. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారి భారత్‌లో పర్యటిస్తున్న ఆయనకు సాదర స్వాగతం పలికినట్లు భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ వెల్లడించారు. భారత్‌లో మూడు రోజుల పాటు (డిసెంబరు 15-17 వరకు) అధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే పర్యటన కొనసాగనుంది. అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన అనంతరం మనదేశంలో చేపట్టిన తొలి ద్వైపాక్షిక పర్యటన ఇదే. శ్రీలంక విదేశాంగ మంత్రి విజితా హెరాత్‌తోపాటు మరో మంత్రి అనిల్ జయంత ఫెర్నాండో కూడా ఉన్నారు.తొలుత భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో దిసనాయకే సమావేశం కానున్నారు. అనంతరం ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో భేటి కానున్నారు. ప్రధానంగా ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాల బలోపేతం, ఇతర అంశాలపై చర్చించే అవకాశం ఉన్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. దీంతోపాటు సముద్ర భద్రతా సహకారానికి సంబంధించిన అంశాలు కూడా చర్చించనున్నట్లు తెలుస్తోంది.

## ఆయుధాలు వీడి రండి..

- మీ పునరావాస బాధ్యత మాది
- 'లొంగిపోవాలనుకొనే నక్సలైట్లను మేం స్వాగతిస్తున్నాం
- 2626మార్చి నాటికి మావోయిస్తు రహితంగా భారత్
- నక్సల్స్‌కు అమిత్ షా విజ్ఞప్తి

జగ్దల్‌పూర్: నక్సలైట్లు ఆయుధాలు వీడి.. లొంగిపోవాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా విజ్ఞప్తి చేశారు. ఛత్తీస్‌గఢ్‌లోని జగ్దల్‌పూర్‌లో జరిగిన 'బస్తర్ ఒలింపిక్స్' ముగింపు వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ''లొంగిపోవాలనుకొనే నక్సలైట్లను మేం స్వాగతిస్తున్నాం. ఆయుధాలు వీడండి. లొంగిపోయి జనజీవన స్రవంతిలో చేరండి. మీ పునరావాసం బాధ్యత మాది. ఈ విజ్ఞప్తిని తిరస్కరిస్తే.. భద్రతా బలగాలతో కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుంది. బస్తర్‌లో నక్సలిజం అంతమైతే.. ఇక్కడి ప్రకృతి అందాలను వీక్షించేందుకు కశ్మీర్ కన్నా ఎక్కువ మంది పర్యాటకులు వస్తారు. 2026 మార్చి నాటికి దేశాన్ని మావోయిస్టు రహితంగా మారుస్తాం'' అని అమిత్ షా వ్యాఖ్యానించారు.

2026 మార్చి 31 నాటికి భారతదేశాన్ని నక్సల్ రహితంగా మార్చాలన్న ప్రధాని మోదీ సంకల్పాన్ని నెరవేర్చేందుకు ఛత్తీస్‌గఢ్ పోలీసులు కట్టుబడి ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఛత్తీస్‌గఢ్‌లో అధికారంలో ఉన్న సమయంలో తీవ్రవాద శక్తులపై చర్యలు అంత వేగంగా ఉండేవి కాదని విమర్శించారు. ఇక్కడ బీజేపీ ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే చర్యల్ని వేగవంతం చేశామన్నారు. ఏడాదిలో 287మందిని భద్రతా బలగాలు అంతం చేయగా.. 992మందిని అరెస్టు చేశామని.. 836మంది లొంగిపోయారని వివరించారు.



# కేసులకు భయపడే ప్రసక్తే లేదు

**విశ్వంభర, జగిత్యాల:** రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని సర్కారు జారీ చేసిన గెజిట్‌ను, ఆదేశాలను ధిక్కరించి జగిత్యాల పట్టణంలో ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహ ఏర్పాటుకు బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రానికి వచ్చిన కవితకు బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తలు గజమాలతో ఘన స్వాగతం పలికారు. ఆ తర్వాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం తెలంగాణ తల్లి విగ్రహ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం ఎన్ని జీవోలు, గెజిట్‌లు జారీ చేసినా ఉద్యమ తెలంగాణ తల్లినే తాము ప్రతిష్ఠించుకుంటామని తేల్చిచెప్పారు. కేసులకు భయపడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఉద్యమకాలంలో తెలంగాణ తల్లి తమకు స్ఫూర్తిని ఇచ్చిందని.. ధైర్యాన్ని నింపిందని తెలిపారు. ఉద్యమ తెలంగాణ తల్లి చేతిలోని బతుకమ్మను కాపాడుకొని విశ్వమంతా వ్యాపింపజేస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వంపై కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దాడిని గ్రామ గ్రామాన ఎండగడుతామని పిలుపునిచ్చారు. గ్రామ గ్రామాన ఉద్యమ తెలంగాణ తల్లి విగ్రహాలను ప్రతిష్ఠిస్తామని ప్రకటించారు.

**కస్తూర్బా పాఠశాల సందర్శన..**

సారంగాపూర్‌లోని కస్తూర్బా పాఠశాలను కవిత సందర్శించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బందితో ముచ్చటించి సమస్యలపై ఆరా తీశారు. అనంతరం విలేకరులతో మాట్లాడారు. కస్తూర్బా పాఠశాలలకు పెంచిన డైట్‌చార్జీలను ప్రభుత్వం వర్తింపజేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 472 కస్తూర్బా పాఠశాలలు ఉన్నాయని, పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఉన్నారన్నారు. పెంచిన డైట్ చార్జీలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కస్తూర్బా విద్యార్థినులకు మంచి పౌష్టికాహారాన్ని అందించాలని, ఈ విషయంపై రాజీ పడవద్దని ప్రభుత్వానికి సూచించారు. సర్వశిక్ష అభియాన్ పథకం కింద పనిచేస్తున్న వారితో పాటు కస్తూర్బా పాఠశాలల్లో పనిచేస్తున్న టీచర్లను రెగ్యులరైజ్ చేస్తానని గతంలో సీఎం రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వెంటనే ఆ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గతంలో తాను ఎంపీగా ఉన్న సమయంలో జూనియర్ కాలేజీని మంజూరు చేయాలని స్థానికులు కోరారని, దాంతో అప్పటి సీఎం కేసీఆర్ జూనియర్ కాలేజీని మంజూరు చేశారని, త్వరలో అది ప్రారంభమవుతుందని చెప్పారు. కేసీఆర్ ఏ లక్ష్యంతో అయితే గురుకుల పాఠశాలల పెట్టారో ఆ లక్ష్యాన్ని దెబ్బతీసే విధంగా ఈ ప్రభుత్వం వ్యవరించిందని, దానికి ప్రతిచర్యగా బీఆర్ఎస్ ఉద్యమిస్తోందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ చేసిన ఉద్యమాల వల్ల ప్రభుత్వం గురుకుల పాఠశాల విద్యార్థులకు డైట్ చార్జీలు పెంచడం, నూతన డైట్ మెనూను విడుదల చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు.

**సంజయ్ పార్టీ మారినా ప్రజలు కేసీఆర్‌తోనే..**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీలో చేరడంపై విలేకరులు అడిగిన కవిత స్పందించారు. సంజయ్ పార్టీ మారినా కూడా ప్రజలు కేసీఆర్‌తో బీఆర్ఎస్ పార్టీతో ఉన్నారని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ వచ్చి జగిత్యాలలో ప్రచారం చేసినా కూడా బీఆర్ఎస్ అభ్యర్థి అయిన సంజయ్ కుమార్‌ను ప్రజలు గెలిపించారని, అంటే ఇది సంజయ్ వ్యక్తిగత గెలుపు కాదని, కేసీఆర్ గెలుపుగా చూడాలని సూచించారు. నాయకులు పార్టీ మారినంత మాత్రానా బీఆర్ఎస్ పార్టీకి వచ్చే నష్టం ఏమీ లేదని, బీఆర్ఎస్ కార్యకర్తలు పటిష్ఠంగా ఉన్నారని తెలిపారు. రానున్న రోజుల్లో గులాబీ జెండాను ఎగరేస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, జగిత్యాల జిల్లా పార్టీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ దావ వసంత, మాజీ మార్క్‌ఫెడ్ చైర్మన్ లోక బాపురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కూలీలకు ఏడాదికి రూ.12వేలు

(మొదటి పేజీ తరువాయి)

డిసెంబరు 28న నిరుపేద కూలీలకు మొదటి విడత డబ్బులు రూ.6వేలు ఇస్తామని ప్రకటించారు. వచ్చే సంక్రాంతి నుంచి రైతులకు రైతు భరోసా డబ్బులు అందజేస్తామన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు వ్యవసాయానికి, రైతుల కోసం నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చు చేసిందన్నారు. పదేళ్లు అధికారంలో ఉండి బీఆర్ఎస్ రైతులకు ఒరగబెట్టింది ఏమీ లేదన్నారు. ఉన్నది లేనట్టు.. లేనిది ఉన్నట్టు భ్రమలు కలిగించి ప్రజలను మోసం చేయడమే బీఆర్ఎస్ నాయకులకు తెలుసన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశ్రమల విస్తరణకోసం ప్రజా ప్రభుత్వం కొత్తగూడెం, రామగుండం, ఆదిలాబాద్, వరంగల్ ప్రాంతాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయనుందని వివరించారు. రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు తలమానికంగా మూసీని అభివృద్ధి చేయడానికి మూసీ పునరుజ్జీవ కార్యక్రమం చేపట్టామన్నారు.

**అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్**

అన్ని జిల్లాలను కలుపుతూ రీజినల్ రింగ్‌రోడ్ ఏర్పాటు చేస్తాం. ఔటర్ రింగ్‌రోడ్, రీజినల్ రింగ్‌రోడ్ మధ్య ఇండస్ట్రియల్, హౌసింగ్ క్లస్టర్లు ఏర్పాటు చేసి భవిష్యత్ తరాలకు అందించబోతున్నాం. రాష్ట్ర అప్పులపై భారాస నాయకులు పచ్చి అబద్ధాలు చెబుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. పదేళ్లు అధికారంలో ఉన్న భారాస పాలకులు ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ, పంచాయతీరాజ్, ఆసుపత్రులు, ఉద్యోగుల జీపీఎఫ్, మిడ్ డే మీల్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ తదితర బకాయిలు రూ.40,154 కోట్లు. పదేళ్లలో ప్రత్యక్షంగా, పరోక్షంగా భారాస ప్రభుత్వం రూ.7,11,911 కోట్లు అప్పులు చేసి ప్రజలపై భారం మోపింది. రాష్ట్ర ప్రభుత్వం బ్యాంకులకు 2014 నాటికి ఏడాదికి చెల్లించాల్సిన అప్పు రూ.6,400 కోట్లు ఉండగా, పదేళ్లలో భారాస చేసిన అప్పుల వల్ల ఏడాదికి రూ.66,782 కోట్లు చెల్లించే దుస్థితికి భారాస తీసుకెళ్లింది. సన్నాలపై క్వింటాకు ఇస్తున్న రూ.500 బోనస్ ద్వారా ప్రతి ఏకరాకు రూ.10వేల నుంచి 15వేల వరకు అదనంగా రైతులు లబ్ధి పొందుతున్నారు. ప్రజా ప్రభుత్వం రైతుల పక్షపాతిగా పనిచేస్తోంది. ఏడాది కాలంలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి రైతులకు నేరుగా రూ.50,953 కోట్లు ఖర్చుచేసింది'' అని భట్టి విక్రమార్క వివరించారు.

# రాజీ మార్గమే రాజా మార్గం

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి**




**విశ్వంభర, ఎల్బీనగర్ :** రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి , రంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థచైర్మన్ శశిధర్ రెడ్డి అన్నారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ , రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లాలోగల అన్ని కోర్ట్ ప్రాంగణాలలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడమైనది అని అన్నారు. ఈ లోకదాలత్ లో సెటిల్ చేసుకోవడం ద్వారా తాము సివిల్ కేసులలో చెల్లించిన కోర్ట్ ఫీస్ కూడా తిరిగి పొందొచ్చు అని చెప్పారు. తమ కేసులను అనగా ఆస్తి పరమైన కేసులు, కుటుంబ సమస్యల కేసులు పరిష్కారం చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్, మధ్యవర్తిత్వం ఒక మంచి వేదిక అని చెప్పారు. లోక్ అదాలత్ లో కేసు రాజీ అవ్వడం ద్వారా ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. రంగారెడ్డి జిల్లా రాష్ట్రము లో ప్రథమ స్థానం లో ఉండాలి అని ఆశించారు. జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి , సీనియర్ సివిల్ జడ్జి పి.శ్రీదేవి మాట్లాడుతూ.. అన్ని కోర్ట్ ప్రాంగణాలలో 30 లోక్ అదాలత్ బెంచిలు ఏర్పాటు చేశామని ఇందులో రాజీకి ఆమోద యోగ్యమైన క్రిమినల్ కేసులు ,సివిల్ దావాలు, చెక్ బౌన్స్ కేసులు, మోటారు వాహన ప్రమాద బీమా కేసులు, కన్స్యూమర్ కోర్టు కేసులు, ప్రీ లిటిగేషన్ కేసులు పరిష్కరించుకొన్నారు అని చెప్పారు. ఈ లోక్ అదాలత్ నిర్వహించుటలో పోలీస్ వారు, ఇన్సూరెన్స్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, పానెల్ అడ్వొకేట్స్, డి ఎల్ ఎస్ ఏ సిబ్బంది తమవంతు సహాయసహకారాలను అందించారు అని అన్నారు. క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, మోటార్ వాహన ప్రమాదభీమా కేసులు, బ్యాంకు రికవరీ, ప్రీలిటిగేషన్ కేసులు అన్ని కలిపి సుమారు 1,48,015 పైచిలుకు కేసులు పరిష్కరించగా.. అన్ని కేసులలో కలిపి రూ.18,72,49,348 వరకు నష్ట పరిహారాన్ని కక్షిదారులకు ఇప్పించారు. అలాగే ట్రాఫిక్ కేసులలో రూ.6,34,67,535/- ప్రభుత్వానికి ఇప్పించడం జరిగిందని తెలిపారు.

## నిరుపేదలకు 'సీఎం సహాయనిధి' అభయహస్తం

డోకూరి ప్రభాకర్ రెడ్డి



**విశ్వంభర, తలకొండపల్లి:** తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామానికి చెందిన టి.రవీంద్ర చారి అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటూ వైద్య ఖర్చుల కోసం సీఎం సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఈ మేరకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో మంజూరైన 60 వేల చెక్కును టి రవీంద్ర చారికి ఆదివారం డోకూరి ప్రభాకర్ రెడ్డి, వెల్జాల్ కాంగ్రెస్ నాయకులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేద ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ మల్లె కేడీ అంబాజీ, మాజీ ఉప సర్పంచ్ అజీజ్, సీనియర్ నాయకులు ఏ.వెంకట్ రెడ్డి, పి.అశోక్ బాబు, మండల్ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండీ ఆరీఫ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండీ అబ్బాస్ తదితరులు పాల్గొన్నారు.

## గట్టు ఇప్పలపల్లిని మండల కేంద్రంగా ప్రకటించాలి



**విశ్వంభర, తలకొండపల్లి:** కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కి గట్టు ఇప్పలపల్లి గ్రామాన్ని మండలం చేయాలని కోరుతూ గట్టు ఇప్పలపల్లి జేఏసీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అలాగే గట్టిపల్లపల్లి నుంచి తలకొండపల్లి రోడ్డుతోపాటు గట్టు ఇప్పలపల్లి నుంచి కల్వకుర్తి పోయే రోడ్డు మరమ్మతులు చేయాలని, గట్టు ఇప్పలపల్లి నుండి వీరన్న పల్లి దొంగ రోడ్డు వరకు బీటీ రోడ్డు, గట్టుప్పలపల్లి నుంచి బల్లుపల్లి కి రోడ్డు, గట్టు ఇప్పలపల్లి నుంచి బోడే తండ వరకు రోడ్డు, గట్టు ఇప్పలపల్లి నుంచి దాసి తండాకు రోడ్డు, గట్టు ఇప్పలపల్లి నుంచి చౌదర్పల్లికి రోడ్డు, గట్టు ఇప్పలపల్లి నుంచి బొమ్మరాజు పల్లికి రోడ్డు, వెంకట్రావు పెట్ నుంచి గడ్డ తండాకు రోడ్డు, వెంకట్రావుపేట్ నుంచి గర్మే తండాకు రోడ్డు నిర్మాణాలు, కల్వకుర్తి నుంచి గట్టు ఇప్పలపల్లి కి బస్సు సౌకర్యం కల్పించాలని వినతి పత్రం లో కోరారు. ఈ కార్యక్రమంలో గట్టుఇప్పలపల్లి, వెంకట్రావుపేట్, ఆర్లకుంట తండా, గడ్డ తండా, వివిధ తండాలవాసులు వివిధ గ్రామస్తులు, జేఏసీ చైర్మన్ ముకురాల అశోక్ గౌడ్, జేఏసీ వైస్ చైర్మన్ ఏదుల శరత్ చంద్ర, ముకురాల ఆంజనేయులు గౌడ్, సెకరెటరీ ఏదుల అనిల్, రమేశ్ నాయక్, ముంబై రాజు శ్యామల కుమార్ సెట్, కొమ్ము సురేష్, పెంటమల్ల రవీందర్, కొమ్ము మల్లేష్, కలిం పాషా, చెన్నయ్య తదితరులు వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్‌కు అన్యూహ్యా స్పందన



**విశ్వంభర, మీర్ పెట్:** శ్రీనివాస రామానుజన్ సేవలు చాలా విశిష్టమైనవని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డా.వి. నరేందర్ రెడ్డి అన్నారు. హైదరాబాదులోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించిచారు. అనంతరం శ్రీనివాస రామానుజన్ స్మారకార్థం నిర్వహించిన అల్ఫోర్స్ మ్యాథ్ ఒలంపియాడ్ టెస్ట్- 2024 నిర్వహణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రామానుజన్ చిన్నతనం నుంచే గణిత శాస్త్రం పట్ల శ్రద్ధ చూపారన్నారు. గణిత శాస్త్రంలో అనేక విషయాలను కనుగొని గణిత శాస్త్రానికి నూతన అధ్యాయాన్ని రచించారని కొనియాడారు. ప్రతి విద్యార్థి రామానుజన్ వల్లే కృషిచేసి వారి మార్గాన్ని అనుసరించి గణితంలో అద్భుతాలు సృష్టించడమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో వారు చేసిన సేవలు వివరించారు. జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ 2024 ను అట్టహాసంగా నిర్వహించారు. తెలంగాణ, మహారాష్ట్రలో అల్ఫోర్స్ విద్యా సంస్థల్లో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో హైదరాబాద్ జిల్లా కేంద్రంగా 1,827 విద్యార్థులు, రాష్ట్రవ్యాప్తంగా ఈ పరీక్షకు సుమారు 15,809 మంది విద్యార్థులు హాజరై ప్రతిభను చాటారని తెలిపారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు 22న బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల యాజమాన్యాలు, కరస్పాండెంట్లు , ప్రిన్సిపాల్స్, శ్రేయోభిలాషులు, గణిత శాస్త్ర ఉపాధ్యాయులు, విద్యా సంస్థల ప్రతినిధులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భార్యను అడవిలో వదిలి వెళ్లిన భర్త!



**విశ్వంభర, సిద్దిపేట:** సిద్దిపేట జిల్లా ములుగు మండలం వంటిమామిడి అడవిలో ఓ యువతిని ఆమె భర్త వదిలివెళ్లాడు. మహారాష్ట్రకు చెందిన విక్రమ్ మన్వర్ ఉద్యోగరీత్యా బెంగళూరులో ఉంటున్నాడు. అక్కడ రబియా అనే యువతితో పరిచయం ఏర్పడటంతో కలిసి ఉంటూ ఈనెల 4న పెళ్లి చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో హైదరాబాద్ వచ్చాక శనివారం మళ్లీ గొడవ జరగడంతో రబియా పెయిన్ కిల్లర్ మాత్రలు మింగింది. దీంతో విక్రమ్ ఆమెను తీసుకొచ్చి అడవిలో వదిలి వెళ్లాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు ఆస్పత్రికి తరలించారు.

## ఇంటింటికి ఎర్ర జెండా



**వి శ్వ ం బ ర ,  రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా, చౌతుప్పల్ మండల కేంద్రంలో పోరాటాల రథసారథి సిపిఎం పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు జరుగు సందర్భంగా ఇంటింటికి ఎర్రజెండా కార్యక్రమంలో రామన్నపేట మండల కమిటీ సభ్యులు బావండ్లపల్లి బాలరాజు ఇంటిపైన జెండా ఆవిష్కరించిన కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ కందుల హనుమంతు, కామ్రేడ్ గోరిగె సోములు, కామ్రేడ్ రాసాల రమేష్, కామ్రేడ్ బావండ్లపల్లి సత్యం పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యదర్శిగా రవి కుమార్



**విశ్వంభర, వరంగల్ :** సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వరంగల్ జిల్లా కార్యదర్శిగా కన్నాల రవి కుమార్ నియమిస్తున్నట్లు సమాచార హక్కు చట్టం సాధన కమిటి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్.చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు సూర స్రవంతి నియామక పత్రాన్ని అందజేశారు. సమాచార హక్కు చట్టం సాధన కమిటీ నూతన వరంగల్ జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన కన్నాల రవి కుమార్.. మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఇచ్చిన పదవికి సరైన న్యాయం చేస్తూ, సంస్థ నియమ నిబంధనలకు అనుగుణంగా పనిచేస్తున్నామన్నారు. ఎన్నికకు సహకరించిన సమాచార హక్కు చట్టం సాధన కమిటీ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ చంటి ముదిరాజ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సూర స్రవంతి, రాష్ట్ర కమిటీకి, జిల్లా కమిటీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి



**విశ్వంభర, ఆమనగల్లు:** శ్రీశ్రీశ్రీ గురు దత్తాత్రేయ జన్మదిన సందర్భంగా ఆమనగల్లు మండల కేంద్రంలోని షిర్డీ సాయిబాబా దేవాలయంలో మధుసూదనాచారి, రవి కిరణ్ ఆధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి యజ్ఞం, పూజ కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి భక్తులు స్వామి దర్శనానికి అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేశారు. దత్తాత్రేయ స్వామి బ్రహ్మ విష్ణు మహేశ్వరుల స్వరూప అని పండితులు గురువు అధి గురువుగా వర్ణించారు. ఈ కార్యక్రమంలో పండితులు రాజేశ్వర్ రావు, ఆనంద్ పాండే, నాయనా చార్యులు, ఆదర్శ్ పండిత్ ఆలయ కమిటీ సభ్యులు పాపిశెట్టి శ్వేతా రాము, ఆంజనేయులు, సన్యాసి నాయుడు, చందు, రాజ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

# జంగయ్య యాదవ్ సేవలు మరువలేనివి



**విశ్వంభర, చారకొండ:** చారకొండ మండలం నాగర్ కర్నూల్ జిల్లా జంగయ్య యాదవ్ సేవలు మరువలేనివని కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె ముస్తఫ అన్నారు. ఈ మేరకు జూపల్లి గ్రామంలో జూపల్లి మాజీ సర్పంచ్ నాకినమోని జంగయ్య యాదవ్ 3వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన సేవలను కొనియాడుతూ నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎస్.కె ముస్తఫ(ముజ్జు భాయ్), వెంకటయ్య, జంగయ్య, సిరాజ్, గోపాల్, దేవేందర్, సాయిలు, సైదులు, కార్తీక్ యాదవ్, రాజు, మల్లికార్జున్, దశరథం, అంజి, రామస్వామి, తిరుపతి, శ్రీకాంత్, జహంగీర్, ఈదమయ్య, శేఖర్, కృష్ణయ్య, అలజీ, పలువురు నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ఉమామహేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం

**హాజరైన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



**విశ్వంభర, కొందుర్గు:** చౌదరిగూడ మండల కేంద్రంలోని శ్రీ దత్తాత్రేయ స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ ఉమామహేశ్వర స్వామి కళ్యాణోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. శుక్లపక్షమి పౌర్ణమి రోజునశ్రీ ఉమామహేశ్వరుని ఆరాధిస్తే సకల శుభాలు కలుగుతాయని, ఎవరైతే తమ విశ్వదైవాన్ని కొలుస్తారో వారికి మనశ్శాంతి, ప్రశాంతత ఉంటుందని అభిప్రాయపడ్డారు. నేటితరం యువత హిందూ సంస్కృతి సంప్రదాయాలపై పూర్తిస్థాయిలో అవగాహన పెంచుకోవడంతో పాటు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకుడు వంకాయల నారాయణ రెడ్డి, హాఫీజ్, ఎం.ఎస్. నటరాజన్, లక్ష్మణ్ నాయక్, శ్రీధర్ రెడ్డి, నర్సింగరావు, జబ్బార్, రాజు నాయక్, పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్**



విశ్వంభర, ఆమనగల్లు: రాబోయే మున్సిపాలిటీ ఎన్నికల్లో బీజేపీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని 15వ వార్డు కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 15వార్డు శక్తి కేంద్రం ఇంచార్జ్ మోక్తాల వెంకటయ్య, మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్‌లతో కలిసి కౌన్సిలర్ లక్ష్మణ్ ఆదివారం 180 బూత్ కమిటీ నూతన అధ్యక్షుడిగా తల్లోజు శ్రీనివాస్, బూత్ సెక్రటరీగా బండమీది మహేష్, లాభర్తీ ప్రముఖ్ టిల్లు యాదవ్, మన్ కీ బాత్ ప్రముఖ్ గుండ్రాతి రమేష్, వాట్సాప్ గ్రూప్ ప్రముఖ్ కిట్టు యాదవ్, బూత్ లెవెల్ ఏజెంట్ ఎరుకలి కృష్ణయ్యలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారిని శాలువాతో సత్కరించి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు ముక్కెరి వెంకటేష్, జెనిగలా గిరి యాదవ్, నాగిళ్ల లక్ష్మణ్, వరికుప్పల రాజు, చాకలి యాదయ్య, వార్డ్ సభ్యులు తల్లోజు రవి, నాగిళ్ల జగన్, ముక్కెరి ప్రవీణ్, శ్రీకాంత్, పోలే రవితేజ, తల్లోజు నిఖిల్, నాగయ్య, ఉమేష్ పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

హరిత మిత్ర అవార్డు గ్రహీత
దైద వెంకన్న



**విశ్వంభర, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని మిట్టి కాలనీలో అడేపు వీరస్వామి, అశ్విని దంపతులు ఆదివారం గృహ ప్రవేశం చేశారు. నూతన గృహ ప్రవేశం సందర్భంగా వారికి ప్రజా హృదయం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో షో మొక్కను అందజేసి దైద వెంకన్న శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా దైద వెంకన్న మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా వివిధ ఫంక్షన్లలో, రాబోయే భావితరాల కోసం మొక్కలు బహుకరిస్తు వాటి ఉపయోగాలు ప్రజలకు ఎంతో గాను ఉపయోగపడాలన్నారు. ఈ మేరకు తనవంతుగా ప్రజలకి తెలియజేస్తూ అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**విశ్వంభర, రామన్నపేట:** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరంలో ఈ నెల 18 బుధవారం శ్రీ శ్రీ శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవానికి ముఖ్య అతిథిగా రావాలని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంకు ఆహ్వాన పత్రిక ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట తాజా మాజీ ఎంపీపీ పూస బాలమణి బాలనర్సింహ, ఆలయ గౌరవ అధ్యక్షులు రుద్రాల గోపాల్ గురు స్వామి, అధ్యక్షులు మళ్లం కృష్ణమూర్తి గురుస్వామి, మిర్యాల వెంకన్న గురుస్వామి, రుద్రాల విక్కీ తదితరులు పాల్గొన్నారు.

### అయ్యప్ప స్వామి దేవాలయానికి విరాళం



**విశ్వంభర, రంగారెడ్డి:** రంగారెడ్డి జిల్లా నందిగామ మండల పరిధిలోని అయ్యప్ప స్వామి దేవాలయ పునర్నిర్మాణానికి అంతిరెడ్డి గూడ గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ జ్యోతి అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ గిరీష్ సతీష్ నాయర్ గురుస్వామి, అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులకు గుడి పునర్నిర్మాణానికి తన వంతు సహాయ సహకారంతో ఒక లక్ష 116 రూపాయలు విరాళం అందజేశారు. విరాళం అందజేసిన వారిని శ్రీ శ్రీ గిరీష్ సతీష్ నాయర్ గురు స్వామి ఆధ్వర్యంలో పూలమాల శాలువాతో సత్కరించారు. వారిని ఆ అయ్యప్పస్వామి ఎల్లవేళలా ఆయురారోగ్యాలతోటి చల్లంగా చూసుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎంపీటీసీ కుమారస్వామి గౌడ్,ఆలయ కమిటీ సభ్యులు బాదుక లక్ష్మయ్య యాదవ్, ఆలయ కమిటీ జర్నల్ సెక్రెటరీ బంటారం సుదర్శన్ గౌడ్, నందిగామ మండలం బీసీ సంఘం అధ్యక్షుడు తుమ్మల నరసింహులు యాదవ్, నందిగామ మాజీ ఉపసర్పంచ్ చించేటి కృష్ణయ్య గౌడ్, బి కృష్ణయ్య, బీ జంగయ్య,వడ్ల రమేష్, కావలి మల్లేష్ నర్సప్పగూడ మాజీ ఎంపీటీసీ ఏ,నరసింహ గౌడ్, నిరంజన్ గౌడ్, శేఖర్,నాట్కో శీను, మాణిక్యం, మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో బాలుడు బలి

ఎమ్మెల్యే మాధవరం



**విశ్వంభర, కూకట్ పల్లి:** నియోజకవర్గంలోని ఫతేనగర్ డివిజన్ ఇందిర గాంధీ పురంలో నాలలో పడి చనిపోయిన సంఘటన స్థలానికి స్థానిక కార్పొరేటర్ పండల సతీష్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. అనంతరం బాధిత కుటుంబానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ జిహెచ్ఎంసి అధికారుల నిర్లక్ష్యంతో కూల్చివేసిన నాలాగోడను కట్టకుండా వదిలేయడంతో ఆడుకుంటూ నాలాలో ఎనిమిది సంవత్సరాల మోజామిల్ ( 8 ) అనే కొట్టుకపోయి మృతదేహం హుస్సేన్ సాగర్ లో లభ్యమైందని కనీసం అధికారులు స్పందించకుండా పలుమార్లు ఫోన్ కాల్ చేసిన జిహెచ్ఎంసి కమిషనర్ స్పందించకపోవడం ఇంత నిర్లక్ష్యంగా అధికారులు పనిచేయడం వల్లనే బాలుడు మృతి చెందాడని బాధిత కుటుంబానికి జిహెచ్ఎంసి అధికారులు అండగా నిలిచి నష్టపరిహారం చెల్లించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పండల సతీష్ గౌడ్, ఆవుల రవీందర్ రెడ్డి, శ్రీహరి, డివిజన్ అధ్యక్షులు బిక్షపతి, గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుదర్శన హెూమం



**విశ్వంభర, ఎల్బీనగర్:** శ్రీలక్ష్మినారాయణ సేవా సమితి ఆధ్వర్యంలో లోక కళ్యాణార్థం పౌర్ణమి సందర్భంగా గురుమాతా దివ్యరమణ చక్రవర్తుల పర్యవేక్షణలో సుదర్శన హెూమం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. చైతన్యపురి డివిజన్ కనిగిరి కాలనీలో వేద బ్రాహ్మణుల మంత్రోచ్చరణం సుదర్శన హెూమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గోదా రంగనాథుల కళ్యాణం పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భక్తులకు అన్న ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు శ్రీ వెంకట రమణ చక్రవర్తుల, సహస్ర, చంద్రశేఖర్, శివానంద అగ్రవాల్, కొండలరెడ్డి, నవీన్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా గ్రూప్-2 పేపర్-1 పరీక్ష

కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్



**విశ్వంభర, సూర్యాపేట:** సూర్యాపేట జిల్లాలో ఆదివారం ఉదయం జరిగిన గ్రూప్-2 పేపర్-1 జనరల్ స్టడీస్ అండ్ జనరల్ ఎబిలిటీస్ పరీక్షకు జిల్లాలోని 49 పరీక్ష కేంద్రాల్లో16,857 అభ్యర్థులకు గాను 8,608 మంది అభ్యర్థులు పరీక్షకు (51.06%)హాజరయ్యారని, 8,249 మంది అభ్యర్థులు ఆబ్సెంట్ అయ్యారని, మధ్యాహ్నం జరిగిన పేపర్2 హిస్టరీ, పోలిటి అండ్ సొసైటీ పరీక్షకు 16,857 అభ్యర్థుల గాను 8,570 (50.83%)మంది అభ్యర్థులు హాజరయ్యారని, 8,287 మంది గైర్హజరయ్యారని జిల్లా కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## రేపటి ప్రజావాణి రద్దు



**విశ్వంభర, మహబూబాబాద్:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్షల నేపథ్యంలో సోమవారం నిర్వహించే ప్రజావాణి రద్దు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## బావిలో నవజాత శిశువు మృతదేహం

**విశ్వంభర, మేడిపల్లి:** మండల పరిధిలోని కట్లకుంట గ్రామశివార్లలో గల వ్యవసాయ బావిలో నవజాత మగ శిశు వు మృతదేహం ఉండటంతో గ్రామస్తులు పోలీసులకు సమాచారం అందించారు. మేడిపల్లి పోలీసులు నవజాత శిశువు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

## అమ్మకు అండగా ఖాకీలు

మురిసిపోయిన పసికందు



**విశ్వంభర, మహబూబాబాద్:** గ్రూప్ 2 పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో జోరుగా సాగుతున్న వేళ తక్షశిల సెంటర్లో ఆసక్తికరమైన సంఘటన చోటు చేసుకుంది. ఒక మహిళ తన చిన్నారిని పరీక్ష హాల్లోకి తీసుకెళ్లడానికి వీలు లేకపోవడంతో, తన పసికందును పోలీసులకు అప్పగించి ధైర్యంగా హాల్లోకి దూరిపోయింది. అక్కడున్న వాళ్లంతా ఆశ్చర్యపోయారు. పోలీసులు చిన్నారిని ముద్దు చేస్తూ పాటలు పాడుతూ సరదాగా గడిపారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

ప్రిన్సిపల్ శిరీష



**విశ్వంభర, మహేశ్వరం:** మహేశ్వరం మండల కేంద్రంలో జై జై కాలేజీలో ఉన్నటువంటి తలకొండపల్లి, రాజేంద్రనగర్ మహాత్మా జ్యోతిబాపూలే బీసీ గురుకుల పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఎండబ్ల్యూ గురుకుల పాఠశాలలకు మెస్ కాస్మోటిక్ చార్జీలకు పెంచినందుకు ప్రభుత్వ అభినందన సభను విద్యార్థులు తల్లిదండ్రులు సమక్షంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మహేశ్వరం కందుకూర్ ఏఈ కార్తీక్ హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గురుకుల విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పోషక విలువలు ఉన్న ఆహారం అందించేందుకు 8 లక్షల మంది విద్యార్థులకు మేలు చేయడమే కాకుండా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ మెస్ చార్జెస్ వీలుగా సంవత్సరానికి 470 కోట్ల అదనపు భారాన్ని వస్తుందని తెలిపారు. అదేవిధంగా గురుకులంలో చదివే విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ కలిగి ఉంటారని కొనియాడారు. విద్యార్థుల క్రమశిక్షణ ఉపాధ్యాయుల ఉపాధ్యాయులకు ఎంతో ఉంటుందని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులలో పాఠశాల అభివృద్ధి ఎంతో కృషి చేస్తుందన్నారు. గురుకుల పాఠశాలలో చదువుతున్న పిల్లలు ఉన్నంత శిఖరాల ఎదుగుతారని తల్లిదండ్రులకు సూచించారు. విద్యార్థులు తల్లిదండ్రులు అభినందించి సంతోషం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ శిరీష, మహేశ్వరం ఎస్సై వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గ్రామీణ క్రీడాకారుల ప్రతిభ గుర్తించేందుకే సీఎం కప్ పోటీలు

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



**విశ్వంభర, కల్వకుర్తి :** 20, 21వ తేదీన సీఎం కప్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో టోర్నమెంట్ కం- సెలక్షన్ స్థానికంగా కల్వకుర్తి లో నిర్వహిస్తామని, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ఒలంపిక్ చీఫ్ ప్యాట్రన్, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా తైక్వాండో ప్రెసిడెంట్ , కల్వకుర్తి స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. గ్రామీణ ప్రాంతంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారి ప్రతిభను వెలికి తీసే కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా ఈ సిఎం కప్పును నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికి తీసి వారికి క్రీడలపరంగా, ఆర్థికంగా ప్రోత్సహిస్తామని తెలియజేశారు. మాస్టర్ ఉమ్మడి జిల్లా ఒలంపిక్ జాయింట్ సెక్రెటరీ స్టేట్ తైక్వాండో సెక్రటరీ మాట్లాడుతూ.. ఉమ్మడి జిల్లా స్థాయిలో సెలక్షన్ అయిన క్రీడాకారులకు ఈనెల 31,1,2 న రాష్ట్రస్థాయి టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ టోర్నమెంట్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రైజ్ మనీతో పాటు, భవిష్యత్తులో మెరుగైన ప్రతిభను కనబరుచుటకు సీఎం కప్ ద్వారా ఆర్థికంగా ప్రోత్సాహాన్ని అందిస్తారని ఎమ్మెల్యే తెలిపారు.

## అక్రమంగా ఇసుక తరలింపు



**విశ్వంభర, మహబూబ్ నగర్:** మూసాపేట మండలంలోని జానంపేట అమ్లెట్ గ్రామమైన తాళ్లగడ్డ వాగు నుండి అక్రమంగా ఇసుకను తరలించి ఇసుకసురులు సొమ్ము చేసుకుంటున్నారు. గత పది రోజుల నుండి ఈ వాగు నుండి జెసిబి తో ట్రాక్టర్లలో లోడ్ చేసి స్థానికంగా ఉండే కంపెనీలలో డంపింగ్ చేసి అమ్ముకుంటున్నారు. ఇంత జరుగుతున్న గాని స్థానిక రెవెన్యూ అధికారులు కానీ పోలీసు యంత్రాంగం కానీ పట్టించుకోకపోవడం శోచనీయమని , వాగు ప్రక్కనగల రైతులు అక్రమ ఇసుక వల్ల తమ భూభాగంలో ఉన్న బోరు బావులు అడుగంటి పోతాయని ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు అక్రమ ఇసుకను అరికట్టాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

## ఆమన్ గల్ వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్‌కు సన్మానం



**విశ్వంభర, కడ్తాల్:** కడ్తాల్ మండలం మక్త మాదారం గ్రామంలో ఆమన్ గల్ వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ గా యాట గీత నర్సింహ ఎన్నికైన సందర్భంగా మక్త మధారం గ్రామ ప్రజలు శాలువ కప్పి సన్మానించారు. తమ గ్రామ వ్యక్తి వ్యవసాయ కమిటీ చైర్ పర్సన్ ఎన్నికైన సందర్భంగా ఆనందం వ్యక్తం చేశారు. ఏఎంసి మాజీ డైరక్టర్ నరసింహ గౌడ్,కిసాన్ సేల్ మండల అధ్యక్షులు బలరాజ్,మాజీ సర్పంచ్ సులోషన సాయిలు, మాజీ ఎంపీటీసీ మంజుల చంద్రమౌళి, యువజన కాంగ్రెస్ నియోజవర్గ ఉపాధ్యక్షులు శాబుద్దీన్,బొద్దు కృష్ణ, మర్ల చెన్నయ్య,శేషుగారి నారాయణ, అరకోట కృష్ణయ్య, జగింలి గణేష్, ఎర్ర శ్రీను, యాదగిరి, మహేష్,యాదయ్య , చంద్రయ్య, రాజేందర్, బోల్గం నరేష్ గౌడ్, రమేష్, నగేష్ ప్రభాకర్, బిచ్చం అడ్డేకార్ రమేశ్, బండి శీను, సాయిలు, అంజయ్య, కన్నయ్య, యూసఫ్, నాసిరోద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదలకు ఆపన్న హస్తం సీఎంఆర్ఎఫ్

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి



**విశ్వంభర, సంగారెడ్డి :** ఆపద కాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు ఆపన్న హస్తం అందిస్తోందని పటాన్ చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. గుమ్మడిదల గ్రామానికి చెందిన భోగయ్య కుమారుడు శ్రీనివాస్ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మెరుగైన చికిత్స కోసం స్థానిక ఎమ్మెల్యే ద్వారా ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. చికిత్స కోసం మంజూరైన 2 లక్షల 50వేల రూపాయల విలువైన ఎల్ఓసి అనుమతి పత్రాన్ని ఆదివారం ఎంఎల్ఏ జిఎంఆర్ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిరుపేదల సంక్షేమం, ఆర్థిక అభ్యున్నతి లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారని తెలిపారు. పూర్తి పారదర్శకతతో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజా పాలన అందిస్తున్నామని తెలిపారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**విశ్వంభర, మిర్యాలగూడ:** ఆర్యవైశ్య సంఘం జిల్లా మాజీ అధ్యక్షులు తెడ్ల జవహర్ బాబు కూతురి వివాహం మిర్యాలగూడ టౌన్ హౌసింగ్ బోర్డు ఎస్పీ కన్వేషన్ హాల్ లో బంధుమిత్రుల నడుమ అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివాహ వేడుకకు మాజీ ఎమ్మెల్యే , పార్టీ మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు నల్లమోతు భాస్కర్ రావు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. వారి వెంట మున్సిపల్ ఛైర్మన్ తిరునగరు భార్గవ్, నాయకులు మాలావత్ రవీందర్ నాయక్, అల్లాని రమేష్, గుడిపాటి సైదులు బాబు, మెరుగు సంజయ్, రేపాల రమేష్, జైని బ్రదర్స్, లింగా రెడ్డి, సైది రెడ్డి తదితరులు ఉన్నారు.

## క్యారం బోర్డ్ విజేతకు దేప ఫౌండేషన్ నజరానా



**విశ్వంభర, ఎల్బీనగర్ :** వరల్డ్ క్యారం బోర్డ్ పోటీలో మూడో స్థానం సాధించిన ఆదిత్య ని సత్కరించి అభినందనలు తెలియజేసి దేప ఫౌండేషన్ నుంచి రూ.25 వేలు ను మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ఆదివారం అందచేశారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం క్రీడలను ఎంతో ప్రోత్సహిస్తుందని అన్నారు. తమ ఫౌండేషన్ ద్వారా ఎంతో మంది నిరుపేదలకు, విద్యార్థులకు, క్రీడాకారులకు తమ వంతు సహాయాన్ని అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి , గణేష్, గడ్డి అన్నారం డైరెక్టర్ బండి మధుసూదన్ రావు, దేప మల్ల రెడ్డి,కె ఎన్ మూర్తి,పగడాల శ్రీశైలం, రాజగోపాల్ ,విప్లవ రెడ్డి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా లక్ష్ ప్రీమియర్ లీగ్ ప్రారంభం



**విశ్వంభర, కరీంనగర్:** ప్రతిష్టాత్మక లక్ష్ ప్రీమియర్ లీగ్‌ను వాయిస్ ఫర్ క్రికెట్ స్టేడియం, బొమ్మకల్, కరీంనగర్‌లో ఘనంగా ప్రారంభించారు. మొత్తం 128 జట్లు పాల్గొంటున్న ఈ టోర్నమెంట్ క్రికెట్ అభిమానులను ఉర్రూతలూగించే మ్యాచ్‌లు, అద్భుత ప్రతిభతో ఆకట్టుకోనుంది. ఈ కార్యక్రమాన్ని స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి ముస్తాక్ అలీ స్పాన్సర్ చేశారు. క్రీడలు, యువత అభివృద్ధిని ప్రోత్సహించడంలో ఆయన అందిస్తున్న మద్దతు ప్రశంసనీయమని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన ముస్తాక్ అలీ, క్రీడలను ప్రోత్సహించడం, స్థానిక ప్రతిభకు అవకాశాలు కల్పించడం తన లక్ష్యమని, అలాగే జట్టుగా పని చేయడం, ఐక్యతను పెంపొందించడమే ఈ టోర్నమెంట్ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇతర ప్రముఖులు టోర్నమెంట్ స్థాయిని అభినందించి, అన్ని జట్లకు శుభాకాంక్షలు తెలిపారు. టోర్నమెంట్ విజేతలకు రూ. 1,00,000, రన్నరప్‌లకు ?50,000 నగదు బహుమతి ఇవ్వబడుతుంది అని అన్నారు . ఈ టోర్నమెంట్ ఆసక్తి ఉన్న క్రికెటర్లకు గొప్ప వేదికగా నిలుస్తోంది.ఈ కార్యక్రమంలో ముస్తాక్ అలీ, స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి , పురుమల్ల శ్రీనివాస్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇన్‌చార్జ్, డాక్టర్ ప్రదీప్ కుమార్, సయ్యద్ గులామ్ హుస్సేన్, అజహర్ దబీర్, వాసీం, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## న్యాయం జరిగేంతవరకు పోరాడుతాం

– ఏకశిలా ప్లాట్ ఓనర్స్



**విశ్వంభర, పోచారం:** మేడ్చల్ జిల్లా పోచారం మున్సిపల్ పరిధిలోని కొర్రెముల ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వహించిన ఏడవ వారం సమావేశానికి గోపు బాలరాజు యాదవ్ సంఘీభావం తెలియజేశారు. ఏకశిలా ప్లాట్ ఓనర్స్ మాట్లాడుతూ కొర్రెములలో రెవిన్యూ పరిధిలో ఉన్న సర్వేనెంబర్ 739, 749 లో ఉన్న 14 ఎకరాలలో 1985 సంవత్సరంలో ప్లాట్లు చేశారని, 2006లో బిల్డర్ వెంకటేష్ తప్పుడు పత్రాలు సృష్టించి పాస్ పుస్తకాలు పొందాడని అన్నారు. ప్లాట్లు ఓనర్ల సమస్య తీరేంతవరకు సమావేశం నిర్వహిస్తామన్నారు. సోమవారం జరిగే ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఈ సమస్యలను మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామన్నారు.

## ఐఎన్టీయూసీ మండల ప్రధాన కార్యదర్శిగా జెక్కలి శ్రీశైలం యాదవ్



**విశ్వంభర, సంస్థాన్ నారాయణపురం:** సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు దొల్ల గణేష్ అధ్యక్షతన ఐన్టీయూసీ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ పాల్గొని ఐఎన్టియూసీ ని మండల వ్యాప్తంగా విస్తరించాలని, కార్మికులకు న్యాయబద్ధమైన సమస్యలను ఐఎన్టీయూసీ పరిష్కరించే విధంగా సంసిద్ధం కావాలని ఐఎన్టీయూసీ నాయకులకు పిలుపునిచ్చారు. తదనంతరం ఐఎన్టీయూసీ మండల ప్రధాన కార్యదర్శిగా జక్కలి శ్రీశైలం యాదవ్ నీ నియమిస్తూ శ్రీశైలం యాదవ్ కి నియామక పత్రాన్ని ఐఎన్టీయూసీ మండల అధ్యక్షులు దొల్ల గణేష్, జిల్లా ఉపాధ్యక్షులు కరంటోతు ప్రజ్ఞా నాయక్ అందించారు. ఈ సందర్భంగా జక్కలి శ్రీశైలం యాదవ్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు సుడుగు జీవన్ రెడ్డి, మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఐఎన్టీయూసీ జిల్లా మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐన్టీయూసీ మండల కార్యదర్శి సుక్క శ్రీను, ఐన్టీయూసీ పుట్టపాక గ్రామశాఖ అధ్యక్షులు నడికుడి లింగయ్య,పిట్ట బిక్షం,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గునుగంటి రాజు,జక్కల యాదయ్య, అందె యాదయ్య,ఏపూరి శివయ్య తధితరులు పాల్గొన్నారు.

## రఘునాథపాలెం గుట్టల్లో పెద్దపులి సంచారం



**విశ్వంభర, భద్రాద్రి కొత్తగూడెం:** భద్రాద్రి కొత్తగూడెం బీ కరకగూడెం మండలం రఘునాథపాలెం గుట్టల్లో పెద్దపులి పెద్ద పెద్ద అరుపులతో గాండ్రింపులు చేయడంతో అడవి శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు స్థానికులు. లభించన పాదముద్రలు, అన్వేషన్లో అడవి శాఖ అధికారులు, పెద్దపులికి హాని కలిగిస్తే కఠిన చర్యలు ఉంటాయని మణుగూరు ఎఫ్డిఓ సయ్యద్ మక్సుద్ మోహిద్దిన్ తెలిపారు.

# వైభవంగా అయ్యప్ప మహాపడి పూజ

**హాజరైన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీమంత్రి జగదీష్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు**

**విశ్వంభర, మహేశ్వరం:** కందుకూరు మండలంలోని సరస్వతీ గూడ ఫంక్షన్ హాల్ ఓపెనింగ్, అలాగే దెబ్బడగూడలో అయ్యప్పస్వామి పూజా స్వాముల ఇరుముడి కార్యక్రమంలో మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి పాల్గొన్నారు. అనంతరం వారికి స్వాములు అయ్యప్ప స్వామి వారి తీర్థప్రసాదాలతో పాటు శాలువాతో సత్కరించారు. ఆయనతో పాటు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, అయ్యప్ప స్వామివారి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వామి మహా పూజలో అందెల శ్రీరాములు

**విశ్వంభర, మహేశ్వరం:** మండల కేంద్రంలో ఇమ్మడి శ్రీహరి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరై అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్ప స్వామికి వేదమంత్రాలతో మెట్ల పూజ, దీపారాధన అయ్యప్ప స్వామి జోలపాటలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది. ఈ కార్యక్రమంలో మండల బీజేవైఎం అధ్యక్షులు వనంపల్లి శ్రవణ్, బిజెపి సీనియర్ నాయకులు గుర్రం యాదయ్య, ఇమ్మడి వీరేష్, రాఘవేందర్, చింటూ, శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.



**విశ్వంభర, మహేశ్వరం :** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలోని శ్రీ అంగడి వీరభద్ర సన్నిధానం లో నిర్వహించిన ఇరుముడి పూజ మహోత్సవంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ పాల్గొని అయ్యప్ప స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ 41 రోజులు కఠోర దీక్షతో పూజలు నిర్వహించి శబరికి బయలుదేరుతున్న స్వాములకు ఆ అయ్యప్ప స్వామి వారి దయ, కృప ఉండాలని అందరూ కూడా క్షేమంగా వెళ్లి రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, గూడెపు ఇంద్రసేన, కార్పొరేషన్ బీజేవైఎం అధ్యక్షులు రాళ్లగూడెం రామకృష్ణారెడ్డి, బిజెపి సీనియర్ నాయకులు నిమ్మల రవికాంత్ గౌడ్, యాతం వెంకటేష్, గడ్డం శ్రీకాంత్ గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



**విశ్వంభర, సూర్యాపేట:** జిల్లా కేంద్రంలోని జనగాం క్రాస్ రోడ్డులో గల శ్రీ వెంకటేశ్వర కాలనీలో నిర్వహిస్తున్న శ్రీ స్వామి అయ్యప్ప మహా పడిపూజకు హాజరై ప్రత్యేక పూజల్లో మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి పాల్గొన్నారు.



## దివ్యాంగులు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు

డా. ఎన్. గౌతమ్ రావు



**విశ్వంభర, అంబర్ పేట్:** నరేంద్రమోదీ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు పేర్కొన్నారు. అంబర్పేట్ మున్సిపల్ మైదానం లో దివ్యాంగులకు వివిధ విభాగల వారికి సంబంధిత సిబ్బంది కొలతలు తీసుకున్నారు. దివ్యాంగులు శిబిరానికి విచ్చేసిన వారికి కావలసిన వస్తువులను త్వరలో అందిస్తామని కావ్య కిషన్ రెడ్డి తో కలిసి గౌతమ్ రావు అన్నాడు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దివ్యాంగుల కన్వీనర్ కొల్లి నాగేశ్వర్ రావు, కార్పొరేటర్లు అమృత, ఉమా రమేష్ యాదవ్, నేతలు యశ్వంత్,అజయ్, శ్యాం రాజ్, రమేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్ష కేంద్రాల తనిఖీ




**విశ్వంభర, మహబూబాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ 2, పరీక్ష కేంద్రాలను అదనపు కలెక్టర్ రెవెన్యూ కె.వీర బ్రహ్మచారి. గ్రూప్ 2 పరీక్షల నిర్వహణ ఆర్ సి ఓ డాక్టర్ బలరాం నాయక్, డివిహెచ్ఓ మరియన్న, సెంటర్లను తనిఖీ చేశారు.

## సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరికి ఘన సన్మానం



**విశ్వంభర, సరూర్ నగర్ :** తెలంగాణ ఉద్యమకారుడు, సినీయర్ జర్నలిస్ట్ పాశం యాదగిరినీ తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ సభ్యులు గోర శ్యామసుందర్ గౌడ్, మరోజు రామాచారి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. రామాచారి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తిచ్చడం స్వాగతిస్తూ , తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన మాటప్రకారం 250 గజల స్థలం, గౌరవవేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హరితి రూడా తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయడానికే కొత్త సంఘాలు

**తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసియేషన్**



**విశ్వంభర, హనుమకొండ:** రెవిన్యూ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల ఐక్యతను దెబ్బతీయడానికి కొత్త సంఘాలు పెట్టి సంఖ్యా బలం చూపించుకుందామని విశ్వప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ నాన్ గెజిటెడ్ అసోసి యేషన్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు అయినవోలు ఆర్ ఐ మరుపట్ల మల్లయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, వారి వద్ద సభ్యత్వాలు తీసుకోవద్దని తెలియజేశారు. రెవిన్యూ శాఖలో పనిచేస్తున్న నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించలేని సంఘాలు ఉన్నందున మేము తెలంగాణ రెవిన్యూ ఎంప్లాయిస్ నాన్ గేజిటెడ్ అసోసియేషన్ సంఘాన్ని స్థాపించున్నామని అన్నారు.

# అనాథ విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేత



**విశ్వంభర, ఎల్బీనగర్:** టీపీసిసి ప్రచార కమిటి చైర్మన్, కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ మధుయాష్కి గౌడ్ జన్మదినం సందర్భంగా ఆదివారం ఎల్బీనగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు స్నేహపురికాలనీ అధ్యక్షులు ఆనంతుల సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ అనాధ విద్యార్థి గృహంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పండ్లు అందజేశారు. విద్యార్థులకు ఈ సహకారం అందించిన అనంతుల సురేందర్ రెడ్డికి విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతుల సురేందర్ రెడ్డి అనాధ విద్యార్థి హాస్టల్ ని పరిశీలించారు. విద్యార్థుల స్వయంగా హాస్టల్ నిర్వహణ చేసుకుంటున్న తీరుని వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంజులా రెడ్డి, రాక్ హిల్స్ కాలనీ అధ్యక్షులు జయపాల్ రెడ్డి. శ్రీధర్ రెడ్డి. వాటర్ బోర్డ్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామరాజు, కాంగ్రెస్ నాయకులు అంబరీష్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వెంకటేశ్వరరావు. వెంకటేశ్వర్ రెడ్డి, నాగరాజు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బడంగ్ పేటలో ఫ్రీ క్రిస్మస్ వేడుకలు

**హాజరైన కే ఎల్ ఆర్**




**విశ్వంభర, మహేశ్వరం:** దేశంలో అన్ని కుల, మతాలను సమానంగా చూసే ఏకైక పార్టీ కాంగ్రెస్‌దే అని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. బడంగ్ పేట కార్పొరేషన్ నాదర్ గుల్ లో పాస్టర్ సాయిలు ఆధ్వర్యంలో బియుపిఎ ఫ్రీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా కే ఎల్ ఆర్ మాట్లాడుతూ హిందూ, ముస్లిం, క్రిస్టియన్ బాయ్ బాయ్.. అనే సిద్ధాంతాన్ని దేశానికి హస్తం పార్టీ నేర్పిందని గుర్తుచేశారు. కొన్ని పార్టీలు మత రాజకీయాలు చేస్తూ దేశ పౌరుల మధ్య చిచ్చు పెట్టే కుట్రలు చేస్తున్నాయని లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 25న క్రిస్మస్ వేడుకలను తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించి మత సామరస్యాన్ని చాటుతామని చెప్పారు. ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతినకుండా అందరి దేవుళ్లను సమానంగా గౌరవిస్తామని కిచ్చెన్న తెలిపారు. రంగారెడ్డి జిల్లా నుంచి వచ్చిన క్రైస్తవ సోదర సోదరీమణులకు ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు చెప్పారు కేఎల్ఆర్. భవిష్యత్ లో ఉన్నత రాజకీయ పదవులు చేపట్టాలని పాస్టర్లు ప్రార్థన చేసి కిచ్చెన్నగారికి దీవెనలు అందించారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు సహా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత స్థానానికి ఎదగాలి

**డిప్యూటీ ఈవో విజయలక్ష్మి**



**విశ్వంభర, మలక్ పేట్:** ప్రతి విద్యార్థి లక్ష్యాన్ని ఏర్పరచుకొని లక్ష్యసాధన దిశగా ప్రయత్నం చేస్తూ ఉన్నత స్థానానికి ఎదగాలని డిప్యూటీ ఈవో విజయలక్ష్మి అన్నారు. పూర్వ విద్యార్థుల చతుర్ధ ఆత్మీయ సమ్మేళనం పేరుతో 1969 బ్యాచ్ కు చెందిన 40 మంది విద్యార్థులు మలక్పేట్ లోని ప్రభుత్వ పాఠశాలలో రీ యూనియన్ అయ్యారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి నీ ఘనంగా సన్మానించారు. ఆమె మాట్లాడుతూ 1969 విద్యార్థిని విద్యార్థులు కలుసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. చదువుతున్న ప్రస్తుత విద్యార్థులకి సహాయం చేయటడం ఆనందంగా ఉందని, విద్యార్థులందరు వీరిని స్ఫూర్తి గా తీసుకుని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థి కే ఎస్ కుమార్ మాట్లాడుతూ వారికి అవసరం వచ్చినప్పుడు ఈ బ్యాచ్ తప్పకుండ ఎటువంటి సహాయ మయిన చేస్తుందని, బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలని తమ బ్యాచ్ లో అందరూ ఉన్నత స్థానాలలో పని చేసి రిటైర్ అయినట్టు వివరించారు. ప్రస్తుతం 10వ తరగతి చదువుతున్న 90 మంది విద్యార్థిని విద్యార్థులకు పూర్వ విద్యార్థులు కం బాక్స్, పెన్ను, ఎగ్జామినేషన్ ప్యాడ్లను, 40 మంది విద్యార్థులకు యూనిఫాములను అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సి వి లక్ష్మి, ఆర్ ప్రభాకర్, ఏం రామకృష్ణారావు, సిబ్బంది అనురాధ, అడపాల నాగేశ్వరి లు పాల్గొన్నారు.

# సంఘటితంగా ఉంటే అభివృద్ధి సాధ్యం

**రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర**



**విశ్వంభర, మహబూబ్బాద్:** మున్నూరు కాపులు సంఘటితంగా ఉంటే అభివృద్ధి సాధ్యమని రాజ్యసభ సభ్యుడు, మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అమీనాపురంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన ఎం.కే కన్వెన్షన్ హాల్ ను భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాజ్యసభ మాజీ సభ్యుడు వి.హనుమంతరావుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు బానోత్ శంకర్ నాయక్, దాస్యం వినయభాస్కర్, నన్నపునేని నరేందర్, మున్నూరుకాపుసంఘం రాష్ట్రఅధ్యక్షుడు కొండ దేవయ్య, జిల్లాఅధ్యక్షుడు నీలం శ్రీనివాస్, మండలఅధ్యక్షుడు చందా గోపి, కార్యదర్శి కమటం శ్రీనివాస్, న్యాయ సలహాదారుడు తుంపిల్ల శ్రీనివాస్ రావుల మురళి తదితరులు పాల్గొన్నారు.

## బహుజన విప్లవ యుద్ధ వీరుడు పాపన్న



**విశ్వంభర, నాగారం:** బహుజన విప్లవ యుద్ధ వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ అని ప్రముఖ సినీ హీరో పంజాల జైహింద్ గౌడ్, పరిటాల రవికుమార్ గౌడ్ అన్నారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పులుసు వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామంలో విగ్రహ భూమి పూజ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న యుద్ధ వీరుడు, విప్లవ యోధుడు అని అన్నారు. ఆయన ఆశయ సాధన కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మొలకపూరి శ్రీకాంత్ గౌడ్, పొదిలి రమేష్, గిలకత్తుల రాము, ప్రజా గాయకులు రమేష్ పొదిల రమేష్ జలగం అబ్బయ్య లోడే రమేష్ వడ్లకొండ వెంకన్న వడ్లకొండ రాములు చిత్తలూరి రమేష్ జక్కి లింగయ్య పులుసు సోమయ్య, మద్దెల భద్రయ్య ఆకుల ప్రతాప్ మల్యాల అశోక్ మొగలగానీ అనిల్ బండ గొర్ల కుమారస్వామి, సుధాకర్, అంజయ్య శీను, కాశీం సాయి వెంకన్న, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోచమ్మ అమ్మవారి ఐదో వార్షికోత్సవం



**విశ్వంభర, ఈస్ట్ బాలాజీ హిల్స్ :** కాలనీలో శ్రీ పోచమ్మ అమ్మవారి ఐదవ వార్షికోత్సవం ఆదివారం నాడు అంగరంగ వైభవంగా నిర్వహించారు. 21వ డివిజన్ కార్పొరేటర్ భూక్య సుమన్ నాయకత్వంలో ఈ మహోత్సవం విజయవంతంగా చేపట్టారు. కాలనీవాసులు, చుట్టుపక్కల కాలనీవాసులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. భక్తులు అమ్మవారి తీర్థ ప్రసాదం స్వీకరించి, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు. పూజా కార్యక్రమాలు, అభిషేకం, మరియు తీర్థ ప్రసాద వితరణ పద్ధతిగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమం భక్తులందరిలో భక్తి భావాన్ని పెంపొందించింది. ముఖ్య అతిథులు గా ఈ వేడుకకు బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ తోటకూర అజయ్ యాదవ్, డిప్యూటీ మేయర్ శ్రావంతి కిషోర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పోగుల నరసింహారెడ్డి, సీనియర్ నాయకులు బొమ్మకు బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహా పిరమిడ్‌లో ధ్యాన కార్యక్రమాలు విజయవంతం చేయాలి

**పిఎస్ఎస్ఎంఆల్ ఇండియా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి**



**విశ్వంభర, కడ్తాల్:** కొత్త సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రపంచం నలుమూలల నుండి వేలాది మంది ధ్యానులతో కలిసి బ్రహ్మర్షి పత్రీజీ నెలకొల్పిన రంగారెడ్డి జిల్లా కడ్తాల్ మండల కేంద్రంలోని కైలాసపురి పిరమిడ్ కేంద్రంలో సామూహిక ధ్యాన కార్యక్రమాలు ప్రతి సంవత్సరం ఘనంగా నిర్వహిస్తారు. ఇప్పుడు ఐక్యరాజ్య సమితి ప్రపంచ ప్రజలకు ధ్యానం యొక్క అత్యవసరాన్ని గుర్తిస్తు డిసెంబర్ 21 వ తేదిని ప్రపంచ ధ్యాన దినోత్సవం గా ప్రకటించడం పట్ల పిరమిడ్ సంతోషాన్ని తెలియజేస్తోంది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించు కుని పిరమిడ్ సొసైటీ మరి హైదరాబాద్ పిరమిడ్ స్పిరిచ్యువల్ ట్రస్ట్ తో కలిసి పిరమిడ్ సొసైటీ లోని అన్నీ విభాగాలు సంయుక్తం గా 2024, డిసెంబర్ 21 వ తేది నుండి డిసెంబర్ 31 వ తేది వరకు 11 రోజుల పాటు పత్రీజీ ధ్యానమహా యాగం నిర్వహించటానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నమనీ తెలిపారు. ప్రపంచ శాంతిని కాంక్షిస్తు తలపెట్టిన ఈ అద్భుత కార్యక్రమములో ప్రజలందరు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా పిరమిడ్ స్పిర్చువాల్ సొసైటీస్ మూమెంట్ ఆల్ ఇండియా కోఆర్డినేటర్ మాధవి రెడ్డి ట్రస్ట్ చైర్మన్, విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు.

# మహిళలకు కుట్టు మిషన్ యంత్రాలు

- మహిళలకు మరింత ఉపాధి అవకాశాలు
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి





**విశ్వంభర, సికింద్రాబాద్:** రాంగోపాల్ పేట డివిజన్ లో జే సి ఐ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలకు ఉచితంగా 100 కుట్టు మిషన్ యంత్రాలను కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు యువతకు ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో 100 కుట్టు మిషన్లు అందించామని తెలిపారు. గత కొన్నేండ్ల క్రితం నేను అంబర్? పేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన స్కిల్? డెవలప్? సెంటర్లు ఇప్పుడు సికింద్రాబాద్? పార్లమెంట్? నియోజకవర్గంలోని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి విస్తరించాయి. మహిళలకు అనేక రకాల ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నాం. మహిళలు వారి కాళ్ల మీద వారి నిలబడాలనే ఉద్దేశంతో ఈ కుట్టు మిషన్లు అందజేస్తున్నాం. పేద, మధ్య తరగతి మహిళలు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతున్నారు. అలాంటి వారికి ఉద్యోగాలు ఇచ్చేందుకు మేము కృషి చేస్తున్నాం. స్టార్టప్? లు, ముద్ర రుణాలు, ఇతర సహాయ సహకారాలు అందిస్తున్నాం. గ్రామీణ ప్రాంతంలో మహిళలకు డ్రోన్ల వినియోగంపై శిక్షణ ఇప్పించి.. వ్యవసాయంలో వాటిని వాడుతూ ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు 'డ్రోన్? దీదీ' పేరిట కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నాం. ఇప్పటికే 15 వేల గ్రామాల్లో పైలెట్? ప్రాజెక్టు కింద శిక్షణ ఇచ్చి 15 వేల డ్రోన్లు ఇచ్చాం. అన్ని బ్యాంకులకు కూడా మోదీ ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు ఇచ్చింది. ముద్ర బ్యాంకు, స్వనిధి యోజన, స్వయం సహాయక సంఘాలకు లక్షల రూపాయల లోన్లు ఇస్తూ ప్రోత్సహిస్తున్నాం.మహిళలకు ఉపాధి అవకాశాలు పెరిగినప్పుడు ఈ సమాజం బాగు పడుతుంది. ఆ దిశగా మేము చర్యలు తీసుకుంటున్నాం అని కేంద్రమంత్రి తెలిపారు.

## విద్యార్థులు చదువుతో పాటు అన్నీ రంగాల్లో రాణించాలి

వలెడిక్టరీ సెషన్‌లో ప్రొ. సాయి క్రిష్ణ దేవ రావు



**విశ్వంభర, నారాయణగూడ:** విద్యార్థులు చదువుతో పాటు అన్నీ రంగాల్లో రాణించాలని ప్రొ. సాయి క్రిష్ణ దేవ రావు కోరారు. ఈ సందర్భంగా వలెడిక్టరీ సెషన్ లో ప్రొ. సాయి క్రిష్ణ దేవ రావు మాట్లాడుతూ.. అనేక జడ్జి మెంట్ ల గురించి విద్యార్థులకు చెప్పారు. అల్ ఇండియా జ్యుడీషియల్ సర్వీస్ వస్తె అన్నీ లా కాలేజీలో నుండి విద్యార్థులు డిస్ట్రిక్ట్ జడ్జీలు అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో కేశవ్ మెమోరియల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ జస్టిస్ ఎల్ .నరసింహ రెడ్డి, వైస్ ప్రెసిడెంట్ నరసింహ రావు, సెక్రెటరీ అన్నదానం సుబ్రమణ్యం, కరస్పాండెంట్ ప్రభాకర్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, డైరెక్టర్ నాగేశ్వర్ రావు, ప్రిన్సిపల్ వాణి పాల్గొన్నారు.

## రూ.వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన ఏర్పాటు చేయాలి

వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్




**విశ్వంభర, భాగ్ లింగంపల్లి:** వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి అని సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్ అన్నారు. ఆర్థిక, విద్య, ఉద్యోగ రాజకీయ రంగాలలో వెనుకబడిన వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులానికి వెయ్యి కోట్లతో ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని సంఘం అధ్యక్షుడు సంగమేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దినేష్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. వీరశైవ లింగాయత్ లింగ బలిజ కులాలకు సంబందించిన బసవ భవనానికి గత ప్రభుత్వం భూమి పూజ చేసి వదిలేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ సీఎం రేవంత్రెడ్డి బసవ భవనం నిర్మాణానికి నిధులు కేటాయించి వెంటనే నిర్మాణ పనులు చేపట్టాలని కోరాడు తమ డిమాండ్ల పరిష్కారం కోసం త్వరలో సీఎం రేవంత్రెడ్డిని కలుస్తామన్నారు. సంఘం గౌరవ అధ్యక్షుడు వెన్నె ఈశ్వరప్ప మాట్లాడుతూ రాష్ట్రంలో తమ కులస్తులు 40 లక్షలకు పైగా ఉన్నారని వారి అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక బడ్జెట్ కేటాయించి సహకరించాలని కోరారు. తమ కులాన్ని కేంద్రంలోని ఓబీసీ జాబితాలో చేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయాలన్నారు. ఓబీసీ జాబితాలో తమ కులం లేని కారణంగా విద్యార్థులకు విద్యా, ఉద్యోగ రంగాలలో అన్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కోశాధికారి రాచప్ప, శివకుమార్, రవికుమార్, మల్లికార్జున్, శ్రావణి, భరత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం



**విశ్వంభర , సికింద్రాబాద్ :** జయగిరి నరసింహస్వామి పుణ్యక్షేత్రంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి కల్లేపల్లి రాజు నేత ఆధ్వర్యంలో సత్యనారాయణ స్వామి వ్రతం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సికింద్రాబాద్ అసెంబ్లీ పద్మశాలి సంఘం అధ్యక్షునిగా పూల మారుతి నీ సికింద్రాబాద్ నియోజకవర్గం లోని అన్ని సంఘాలను సమన్వయపరిచి ఏకగ్రీవంగా నియమించారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ హైదరాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు కత్తుల సుదర్శన్ రావు , తెలంగాణ పద్మశాలి మహిళా సంఘం అధ్యక్షురాలు గుంటక రూప , తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు గుర్రం శ్రవణ్ ,ఎస్ ఎస్ జయరాజు , నరేందర్ ,వనం చంద్ర మౌళి , గుజ్జా ప్రవీణ్ , అల్లి గోవిందు , గోలి జనార్దన్ , బొమ్మ శ్రీధర్ , స్వర్గం బాబురావు , అన్ని సంఘాల నాయకులు పెద్ద ఎత్తున హాజరై ఈ కార్యక్రమం జయప్రదం చేసారు.

## నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ కార్యాలయం ప్రారంభం



**విశ్వంభర, జడ్చర్ల నియోజకవర్గం:** బాలనగర్ మండల కేంద్రంలో పిఎసిఎస్ నూతన భవన ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి తో పాటు జడ్చర్ల శాసనసభ్యులు అనిరుద్ రెడ్డిలు హాజరయ్యి ప్రారంభోత్సవం చేశారు. ప్రారంభోత్సవం అనంతరం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ రైతన్నలందరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము యొక్క సేవలు వాడుకోని వ్యవసాయానికి అవసరమైన ఎరువులు,వ్యవసాయ యంత్రాలు మొదలుగు వాటిని పొందాలని రైతన్నలను కోరారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, బాలానగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ అశ్విని రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ ప్రతాప్, మరియు సింగల్ విండో డైరెక్టర్స్, మాజీ ఎంపిపిలు, మాజీ జడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన అదనపు ఎస్పీ



**విశ్వంభర, సూర్యాపేట:** ఆదివారం గ్రూప్ 2 రాత పరీక్ష కు సంభందించిన సూర్యాపేట జిల్లా కేంద్రంలో పరీక్షా కేంద్రాలను అదనపు ఎస్పీ నాగేశ్వరరావు పరిశీలించారు. పరీక్షా సరళిని, పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ను పర్యవేక్షణ చేశారు. జిల్లా కేంద్రంలో గల ఎస్వీ ఇంజనీరింగ్ కళాశాల, ఎస్వీ డిగ్రీ కళాశాలలు, వీసీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ పరీక్షా కేంద్రాలను సందర్శించారు.

## టీయూడబ్ల్యూజే నూతన కమిటీకి అభినందనలు

మంత్రి పొన్నం ప్రభాకర్

**విశ్వంభర, కరీం నగర్:** తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ కరీంనగర్ జిల్లా నూతన కమిటీ బాధ్యులందరికీ రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. టి యు డబ్ల్యు జే (ఐజేయు ) నూతన అధ్యక్షునిగా ఎన్నికైన గాండ్ల శ్రీనివాస్ , కార్యదర్శిగా ఎన్నికైన కొయ్యడ చంద్రశేఖర్ , కోశాధికారిగా ఎన్నికైన గాజుల వెంకటేష్ , ఉపాధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైన గాండ్ల సంపత్ లకు , మరో ఇద్దరు ఉపా ధ్యక్షులు శైలేందర్, ఎండీ షుకూర్, సంయుక్త కార్యదర్శి లు డి.సంపత్, పోలు సంపత్, చిర్ర తిరుపతి నూతన కమిటీ కార్యవర్గ సభ్యులందరికీ ప్రభాకర్ ఆదివారం రోజున విడుదల చేసిన పత్రికా ప్రకటన ద్వారా శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. కొత్త కార్యవర్గం జర్నలిస్టుల పక్షాన వారికి అండగా నిలబడాలని ఆకాంక్షించారు. ప్రజా పాలన ప్రభుత్వం జర్నలిస్టు ల సమస్యలను పరిష్కరిస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

## భూనిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలి

రచ్చ సుభద్రారెడ్డి




**విశ్వంభర, హైదరాబాద్ :** సోషలిస్ట్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షురాలు రచ్చ సుభద్రారెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ చందన వెల్లి, హైతాబాద్, మాసాన్పల్లి గ్రామాల భూనిర్వాసితు లకు పూర్తి పరిహారం చెల్లించనందున ముఖ్యమంత్రి కి సెప్టెంబర్ లో ఒక లేఖ వ్రాశామని అదే కాపీ కలెక్టర్ రంగారెడ్డి జిల్లాకు ఆర్డీఓ చేవెళ్ల, తాసిల్దార్ కు కూడా పంపించాను కానీ ఎవరి నుండి ఏ సమాధానం రానందున 6న ఒక లేక ముఖ్యమంత్రికి అడ్రస్ చేస్తూ రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు చేవెళ్ల ఆర్డీఓ కు కూడా పంపడమైనదని , మొదటి లేఖకు ముఖ్యమంత్రి స్పందించనందున రెండవ లేఖలో రాయడం వలన ముఖ్యమంత్రి కార్యాలయం నుండి నా లేక రంగారెడ్డి జిల్లా కలెక్టర్కు పంపుతూ నాకు మెసేజ్ ఇచ్చారు. అది జరిగి కూడా నెల రోజులు అయినప్పటికీ ఏ ఒక్కరి నుండి సమాధానం రాలేదు. భూనిర్వాసితులకు పూర్తి పరిహారం చెల్లించాలి అని సుభద్ర రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశానికి రాష్ట్ర ఉపాధ్యక్షుడు రమేష్ నాయుడు జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు మహిళా అధ్యక్షురాలు సునీత రాణి , ప్రవీణ్ యువ వింగ్ కన్వీనర్ పాల్గొన్నారు.

## రంపకాలంలో కష్టాలు ఉంటాయనేది అపోహ

**– మారెడ్డి రాజశేఖర్ రెడ్డి**



**విశ్వంభర, హైదరాబాద్:** విద్యాసంస్థల్లో చదివేవాళ్లు ఏ మాత్రం భయపడాల్సిన పని లేదని, రంపకాలంలో కష్టాలు ఉంటాయనేది అపోహ మాత్రమేనని గ్లోబల్ నావిగేటర్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ కన్సల్టెన్, ఎండీ మారెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాగా చదివే వాళ్లకు అద్భుత అవకాశాలు ఉంటాయన్నారు. ఈ పరిస్థితుల్లోనూ దొడ్డిదారుల్లో ఉద్యోగాల్లో చేయవద్దని మారెడ్డి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వర్సిటీల్లో చేరిన తర్వాత పార్ట్ టైం ఉద్యోగాలకి ఇప్పటివరకు మూడేళ్లు ఛాన్స్ ఉందని, దీన్ని ఆరేళ్లకు పెంచాలని ట్రంప్ భావిస్తున్నారన్నారు. ఇది మన వాళ్లకు గొప్ప అవకాశమన్నారు. కానీ పార్ట్ టైం మాత్రమే ఉన్నవాళ్లు అత్యాశకు పోయి ఫుల్ టైం ఉద్యోగాలు చేరవద్దు అని హితవు పలికారు.

## కేంద్ర మంత్రి సతీమణి గొప్ప మనసు

**విశ్వంభర, హైదరాబాద్ :** అంబర్పేట్ డివిజన్ ప్రేమ్ నగర్ కు చెందిన రాఘవ అనే దివ్యాంగుడు ఇటీవల గుండె పోటుతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సతీమణి కావ్య కిషన్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు మృతుడి భార్య రాధికకి రూ. 50,000 ఆర్థిక సహాయం అందించారు.



## సర్దార్ వల్లభాయ్ పటేల్ సేవలు ఎనలేనివి

నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు




**విశ్వంభర, మహబూబాబాద్ :** భారత స్వాతంత్ర్య సమరయోధులు , సర్దార్ వల్లభాయ్ పటేల్ 74 వ వర్ధంతిని జిల్లా కేంద్రంలో స్థానిక వ్యవసాయం మార్కెట్ జంక్షన్లో నేతాజీ సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా నేతాజీ సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ సర్దార్ పటేల్ తెలంగాణ జాతిపిత అని, వారి యొక్క కృషి వల్లనే తెలంగాణకు నిజాం అరాచ కత్వ పాలన నుండి విముక్తి కలిగిందని, సర్దార్ పటేల్ తెలంగాణకు జాతిపిత అని వారి విగ్రహాన్ని కచ్చితంగా మానుకోట లో ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సేవాసమితి ఉపాధ్యక్షులు లక్ష్మణ్, ప్రధాన కార్యదర్శి వివేక్, ఉప కార్యదర్శి గంగాధర్, కోశాధికారి రోహిత్, కన్వీనర్ లక్ష్మీనారాయణ, కో కన్వీనర్ రామకృష్ణ, ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, మాస్టర్ రుద్రం కార్తికేయ మరికొందరు ఉపాధ్యాయులు నరేష్, భాస్కర్, సాయికృష్ణ , తాతారావు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయసాధన కోసం కృషి చేయాలి



**విశ్వంభర, బషీర్ బాగ్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయసాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని టీఎస్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కేఆర్ రాజ్ కుమార్ అన్నారు. ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రవీందర్, వెంకట్, మహేష్ గౌడ్, మల్లేష్, యాదయ్య, జబ్బర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## 11న అధికారికంగా ఓడ్డే ఓబన్న జయంతి వేడుకలు

ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్



**విశ్వంభర, చిక్కడపల్లి:** వచ్చే ఏడాది జనవరి 11న అధికారికంగా ఓడ్డే ఓబన్న జయంతి వేడుకలు ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ జజెరిపెట్టి జైపాల్ తెలిపారు. వడ్డెర సంఘాల సహకారంతో ఘనంగా వేడుకల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో సంఘం నాయకులు చెల్లంగుల కృష్ణయ్య అధ్యక్షతన రాష్ట్రంలోని వివిధ వడ్డెర కుల సంఘాలతో కలిసి ఓడ్డే ఓబన్న జయంతి ఉత్సవాల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ వడ్డెరుల అభివృద్ధి, సంక్షేమానికి రేవంత్రెడ్డి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ఓబన్న జయంతి ఉత్సవాల కమిటీలో రాష్ట్రంలోని అన్ని వడ్డెర కుల సంఘాల నాయకులను భాగస్వామ్యులను చేసి ఉత్సవాల కమిటీ వేస్తామన్నారు. ఈ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు వేముల వెంకటేష్, శివరాత్రి అయిలు మల్లు, మొగిలి సమ్మయ్య, రాజ్యలక్ష్మి, ఓర్సు శ్రీనివాసరాజు, అనం తయ్య లక్ష్మీనారాయణ, వెంకటేష్ రాములు, ఎల్లయ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**ఉత్సవ కమిటీ ఏర్పాటు అంశంపై రసాభాసా**

ప్రభుత్వం అధికారికంగా నిర్వహించే ఓడ్డే ఓబన్న ఉత్సవాల కమిటీ విషయంపై సమావేశంలో చైర్మన్ జైపాల్కు సంఘం సభ్యులకు మధ్య వాదోపవాదాలు, ఆరోపణలు, ప్రత్యారోపణలు జరిగాయి, ఉత్సవాల కమిటీ చైర్మన్గా అందరి ఆమోదంతో పొందిన వ్యక్తిని నియమించాలని, వైస్ చైర్మన్, డైరెక్టర్ల సభ్యుల నియామకంలో అన్ని సంఘాలకుప్రాముఖ్యత కల్పించాలని, ఈ విషయంలో ఎలాంటి పక్షపాతం లేకుండా వేయాలని చైర్మన్ను కోరారు. ఈ విషయంలో చైర్మన్ సభ్యుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేసి సమావేశం నుంచి బయటకు వెళ్లారు. దీంతో నిర్వాహకులు కృష్ణయ్య అయిలు మల్లు తదితరులు వారిని సమావేశానికి తిరిగి తీసుకు వచ్చారు. అందరి అభీష్టం మేరకే జరుగుతుందని అన్నారు.

# రెండవ రోజు అరుణ శోభితం









**విశ్వంభర, హైదరాబాద్:** అరుణోదయ సాంస్కృతిక సమా ఖ్య 50 వసంతాల సభల రెండవ రోజు హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. అరుణోదయ 50 వసంతాల కార్యక్రమంలో రెండవ రోజు ఆదివారం ప్రతినిధుల సభ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మొదటి సెషన్ లో కామ్రేడ్ మల్సూర్ అధ్యక్షత ప్రభాకర్ సమన్వయం చేశారు. "ప్రజా సాంస్కృతిక ఉద్యమంలో ఎదురవుతున్నసవాళ్లు" అనే అంశం పై అంబటి నాగయ్య సుదీర్ఘ ఉపన్యాసం చేశారు.సామ్రాజ్యవాదపు సంస్కృతి దాడిలో భాగంగా ఈనాటి వస్తువు వ్యవస్థ డిస్పోసల్ వ్యవస్థగా మారిన విధానాన్ని అది ప్రజలపై చూపుతున్న ప్రభావాన్ని సోదాహరణంగా వివరించారు. తర్వాత సెషన్ లో "సామ్రాజ్యవాద సాంస్కృతిక దాడిన నివారించడం ఎలా "?అనే అంశంపై భాస్కర్ నాయక్ సమన్వయంలో మోత్కూరు శ్రీనివాస్ అధ్యక్షత వహించగా ప్రొఫెసర్ కొండా నాగేశ్వరరావు ఉపన్యాసించారు. అతి ప్రాచీన నాగరికతలైన సింధులోయ హరప్పా మొహంజోదారు నాగరికతల సంస్కృతిక విషయాలను వివరిస్తూ ఆనాటి మన ఆహారపు అలవాట్లను దాన్యాగారాలను చరిత్ర ఏ విధంగా లెక్కించిందో కూడా గుర్తు చేశారు. అత్యంత ప్రాచీనమైన మన సంస్కృతిని బ్రాహ్మణీయ భావాజాలం ఫాసిజం పేరుతో ప్రస్తుతం మనపై ఏ విధమైన దాడిని జరుపుతుందో గుర్తు చేశారు. దానిని ప్రతిఘటించడం కోసం అరుణోదయ లాంటి సంస్థలు పనిచేస్తున్నాయంటే దాని వెనకాల ఒక సైద్ధాంతిక దృక్పథం కలిగి ఉండటం అన్నారు. ఇదే సమావేశంలో ప్రజా కళా మండలి, విరసం, తమిళనాడు వారు పంపిన సందేశాలు చదవబడ్డాయి. భోజన విరామానంతరం సుధాకర్ అధ్యక్షతన నిర్వహించబడిన కార్యక్రమంలో కొంతమంది సౌహార్ధ ప్రతినిధులు సందేశాలించారు. అరుణోదయ తెలుగు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలు విమలక్క, తెలంగాణ కార్యదర్శి మల్సూర్, ఏపీ అధ్యక్షులు బోయ సుంకులు, సుధాకర్ హాజరైన ఈ కార్యక్రమంలో ఆహ్వాన సంఘం అధ్యక్షుడు జయధీర్ తిరుమల్‌రావు, కొండా నాగేశ్వర్‌రావు, కట్టా భగవంతరెడ్డి, కొల్లాపురం విమల, మనోజ, రైతుకూలీ సంఘం నాయకులు కర్నాకుల వీరాంజనేయులు, పటోళ్ల నాగిరెడ్డి, పీవోడబ్ల్యూ నేతలు సుజ్ఞానమ్మ, అరుణ, పీడీఎస్‌యూ నాయకులు అల్లూరి విజయ్, సతీశ్, రచయిత్రి జూపాక సుభద్ర, మాస్టార్జీ, తాయమ్మ కరుణ, భూపాల్, మన్నారం నాగరాజు, జనర్దన్, కల్వకుర్తి రాములు పాల్గొన్నారు. ఈరోజు సమావేశానంతరం ముంబయి 'రాము పవర్' (నిశాంత్ నాట్యమంచు)వారి చేతుల మీదుగా "అరుణోదయం"'సావనీర్ ఆవిష్కరించారు.







# జమిలి ఎన్నికల బిల్లుపై సందిగ్ధత

(మొదటి పేజీ తరువాయి)

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటే స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాలని మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ ఆధ్వర్యంలోని కమిటీ ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. స్థానిక సంస్థల ఎన్నికల విషయాన్ని ప్రస్తుతానికి పక్కనబెట్టిన కేంద్ర మంత్రిమండలి.. లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కోసం రూపొందించిన రెండు బిల్లులకు ఈ నెల 12న ఆమోదం తెలిపింది. రామ్‌నాథ్ కోవింద్ సారథ్యంలోని ఉన్నతస్థాయి కమిటీ నివేదిక ఆధారంగా జమిలి ఎన్నికల ప్రణాళికను అమలు చేయడానికి మూడు బిల్లుల ముసాయిదాలను సిద్ధం చేయగా.. గురువారం కేంద్ర కేబినెట్ రెండు బిల్లులకు ఆమోదం తెలిపింది. స్థానిక సంస్థల ఎన్నికలనూ జమిలి ఎన్నికల ప్రక్రియలో కలిపే రాజ్యాంగ సవరణ బిల్లును పెండింగ్‌లో పెట్టింది. తాజాగా, కేంద్రమంత్రి వర్గం ఆమోదం తెలిపిన రెండు బిల్లుల(రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు, కేంద్రపాలిత ప్రాంతాల చట్టాలు (సవరణ) బిల్లు 2024)ను లోక్‌సభ ముందు పెట్టింది.ఈ బిల్లుకు సంబంధించిన ప్రతులను శుక్రవారం సాయంత్రం ఎంపీలకు అందజేశారు. ముసాయిదా బిల్లుల ప్రకారం సార్వత్రిక ఎన్నికల తర్వాత లోక్‌సభ మొదటి సమావేశానికి రాష్ట్రపతి నోటిఫై చేసిన తేదీ నుంచి ఏకకాల ఎన్నికలు అమలులోకి వస్తాయి.

అపాయింటెడ్ డేట్:

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు ఏకకాలంలో నిర్వహించడానికి సంబంధించిన రాజ్యాంగ (129వ సవరణ) బిల్లు వివరాల్లో ముఖ్యాంశాలు ఇలా ఉన్నాయి. 81 ఆర్టికల్‌లో 82(ఏ) చేర్చనున్నారు. ఇది అపాయింటెడ్ డేట్‌ను నిర్ణయిస్తుంది. ఈ డేట్ నుంచి చట్టసభల గడువు(ఐదేళ్లు) మొదలవుతుంది. జనరల్ ఎన్నికలు పూర్తయ్యాక చట్టసభ తొలి సమావేశం నిర్వహించే రోజున రాష్ట్రపతి నోటిఫికేషన్ విడుదల చేసి ఈ మార్పులను అమల్లోకి తెస్తారు. ఇక ఆర్టికల్ 83, 172 సవరణలతో అపాయింటెడ్ డేట్‌కు ముందు ఎన్నికలు జరిగి ఏర్పడ్డ అసెంబ్లీలు, అలాగే ఇంకా పూర్తి కాని చట్టసభల గడువు.. లోక్ సభ గడువుతో ముగుస్తాయి. లోక్‌సభ గడువు ముగియకముందే ఎన్నికల సంఘం ఎన్నికలు నిర్వహించాలి. లోక్‌సభకు జమిలిగా అసెంబ్లీ ఎన్నికలు ఇతర మార్పులకు లోబడి నిర్వహించాలి. అలాగే.. ఏదైనా ఒక అసెంబ్లీకి లోక్‌సభతోపాటుగా ఎన్నికలు నిర్వహించలేని పక్షంలో ఆ అసెంబ్లీకి ఎన్నికలు తర్వాతి తేదీల్లో నిర్వహిస్తామని రాష్ట్రపతితో ఆదేశాలు జారీ చేయడానికి ఎన్నికల సంఘం సిఫార్సులు చేయాలి. సదరు అసెంబ్లీ గడువు లోక్‌సభ గడువుతోనే ముగుస్తుంది. లోక్‌సభ తొలి సమావేశమైన తేదీ మొదలు ఐదేళ్లకాలాన్ని ఫుల్ టర్మ్‌గా పరిగణించాలి.

రాజ్యాంగ సవరణ బిల్లు ప్రకారం ఈ నియమిత తేదీ తర్వాత ఎన్నికైన అన్ని రాష్ట్రాల అసెంబ్లీల పదవీ కాలాలు, లోక్‌సభ పూర్తికాల వ్యవధితో పాటు ముగిసేలా తగ్గియ్యడం ద్వారా ఏకకాల ఎన్నికలకు మార్గం సుగమమవుతుంది. 2024 లోక్‌సభకు సంబంధించి మొదది సమావేశం ముగిసిందున తదుపరి లోక్‌సభ ఎన్నికలు 2029లో జరుగుతాయి. ఆ లోక్‌సభ మొదటి సమావేశంలో రాష్ట్రపతి నోటిఫై చేస్తే ఆ లోక్‌సభ పూర్తి పదవీ కాలం ఉంటే 2034లో తొలి విడత జమిలీ ఎన్నికలు జరుగుతాయి. ఈ బిల్లు ప్రకారం అసెంబ్లీలకు ఉన్న నిబంధనలే కేంద్ర పాలిత ప్రాంతాలపైన ఢిల్లీ, జమ్ము కశ్మీర్, పుదుచ్చేరిలకు కూడా వర్తిస్తాయి.

**లోక్‌సభకు సంబంధించి..**

ఆర్టికల్ 83లో క్లాస్ (2)ను చేర్చి కొన్ని సవరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. వీటి ప్రకారం, ఒక వేళ లోక్‌సభ గడువు ముందుగా రద్దయితే.. ఐదేళ్లలో మిగిలిన కాలాన్ని అన్‌ఎక్స్‌పైర్డ్ కాలంగా గుర్తించాలి. ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించి కొత్త లోక్‌సభను ఎన్నుకున్నా.. ఆ సభ గడువు ఈ అన్‌ఎక్స్‌పైర్డ్ కాలం మేరకే ఉంటుంది. ఆ తర్వాత సభ గడువు ముగిసినట్టుగా పరిగణించాలి. లోక్‌సభ రద్దయిన తర్వాత నిర్వహించే ఎన్నికలను మధ్యంతర ఎన్నికలు, లోక్‌సభ గడువు పూర్తయిన తర్వాత నిర్వహించే ఎన్నికలను జనరల్ ఎలక్షన్స్‌గా పరిగణించాలి.




**అసెంబ్లీలకు సంబంధించి..**

172 ఆర్టికల్‌లో సబ్ క్లాజులను చేర్చి అసెంబ్లీలకు సంబంధించి కేంద్రం సవరణలు చేయనుంది. అసెంబ్లీ తొలి సమావేశం నుంచి ఐదేళ్ల కాలాన్ని ఫుల్ టర్మ్‌గా పరిగణించాలి. ఒక వేళ అసెంబ్లీ ముందస్తుగా రద్దయితే.. ఆ ఐదేళ్ల గడువులో మిగిలిన కాలాన్ని అన్‌ఎక్స్‌పైర్డ్ టర్మ్‌గా భావించాలి. అసెంబ్లీ రద్దు తర్వాత నిర్వహించిన ఎన్నికల్లో ఏర్పడ్డ కొత్త అసెంబ్లీ ఈ అన్‌ఎక్స్‌పైర్డ్ టర్మ్ కాలం వరకే కొనసాగుతుంది. ఆ తర్వాత అసెంబ్లీ రద్దవుతుంది.

**ఇది ప్రజలను కలవర పరిచే ఆయుధం**

'దేశంలోని నిరుద్యోగం. ద్రవ్యోల్బణం లాంటి ప్రధాన సమస్యల నుంచి దృష్టి మళ్లించడానికే కేంద్రం జమిలి ఎన్నికల పాట పాడుతున్నది. ఇది ప్రజలను కలవర పరిచే ఆయుధం. సమస్యలను పక్కదారి పట్టించే అంశం' అని తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ డెరెక్ ఒబ్రెయిన్ విమర్శించారు. జమిలి ఎన్నికలు నిర్వహిస్తే 77 శాతం ఓటర్లు కేంద్రం, రాష్ట్రంలో ఒకే పార్టీని ఎన్నుకునే అవకాశం ఉందని ఐడీఎఫ్‌సీ ఇనిస్టిట్యూట్ చేసిన సర్వే పేర్కొందని అన్నారు. క్రూరమైన దంతాలు, గోళ్లతో కబళించడానికి సిద్ధంగా ఉన్న ఈ బిల్లును పార్లమెంట్‌లో తమ పార్టీ ఎంపీలు వ్యతిరేకిస్తారని టీఎంసీ చీఫ్, బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పష్టం చేశారు.

**'భారత దేశం ఆలోచన' స్ఫూర్తికి విరుద్ధం**

ఈ జమిలి ఎన్నికల బిల్లు 'భారత దేశం ఆలోచన' స్ఫూర్తికి విరుద్ధంగా ఉందని, ఇది దేశ సమాఖ్య నిర్మాణానికి హాని కలిగిస్తుందని సీపీఐ(ఎం) నేత ఎంవై తరిగామి పేర్కొన్నారు. ఈ ప్రజా వ్యతిరేక నిర్ణయాన్ని అన్ని పార్టీల వారు వ్యతిరేకించాలని ఆయన కోరారు. ఇప్పటికే ఒకే దేశంఒకే పన్ను విధానం పేరిట వసూలు చేస్తున్న లక్షలాది కోట్ల రూపాయలను కేంద్రం తన వద్ద ఉంచుకుంటున్నది. తమ వాటా కోసం రాష్ట్రాలు వారిని దేహీ అని వేడుకోవాల్సిన దుస్థితి నెలకొందని విమర్శించారు. భారత దేశ పునాదుల పటిష్ఠత భిన్నత్వంలో ఏకత్వంపై ఆధారపడి ఉందని, దానికి భంగం కలిగించడానికే కేంద్రం చేసే ఏ ప్రయత్నమైనా దేశానికి హాని కలిగిస్తుందని అన్నారు.

**జమిలితో అభివృద్ధి పనులకు ఆటంకం..**

జమిలి ఎన్నికల వల్ల సమయం, డబ్బు ఆదా అవుతుందని కేంద్రం ప్రకటిస్తున్నా, దానిపై విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. దేశమంతా ఏకకాలంలో ఎన్నికలు జరగడంతో ఎన్నికల నియమావళి అమలులోకి వస్తుందని, దాంతో దేశమంతటా అభివృద్ధి పనులు, ముఖ్యమైన అంశాలపై విధాన నిర్ణయాలు ఆగిపోతాయని ఇది ప్రజలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని విమర్శలు వస్తున్నాయి. దేశమంతా జరిగే ఎన్నికలకు సరిపడా భద్రతా సిబ్బంది ఉండరని, దీని కారణంగా శాంతిభద్రతల సమస్య ఏర్పడుతుందని, ప్రభుత్వ ఉద్యోగులు ఎన్నికల విధుల్లో మునిగి తేలడం వల్ల సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని పలువురు పేర్కొంటున్నారు. ఒకవేళ అసెంబ్లీ, పార్లమెంట్ నిర్దేశిత గడువు కన్నా ముందే రద్దయితే మిగిలిన కాలానికి మాత్రమే ప్రజా ప్రతినిధుల పదవీ కాలం ఉండటం వారిని ఎన్నుకున్న ప్రజలను అవమానించడమే కాక, వారి హక్కును కాలరాయడమేనని వారు తెలిపారు.

**2014లోనే..**

2014 పార్లమెంటు ఎన్నికలకు ముందు బీజేపీ పార్టీ మళ్లీ జమిలి ఎన్నికల అంశాన్ని లేవనెత్తింది. తాము అధికారంలోకి వస్తే జమిలి ఎన్నికలను నిర్వహిస్తామని మెనిఫెస్టోలో ప్రకటించింది. గత కొన్నేళ్లుగా బీజేపీ వన్ నేషన్ వన్ ఎలక్షన్ విధానాన్ని అమలు చేస్తామని చెబుతూనే ఉంది. చివరికి మోదీ ప్రభుత్వం జమిలి ఎన్నికల కోసం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఓ కమిటీని ఏర్పాటు చేసింది. పలు రాజ్యాంగ సవరణలు చేసి దేశవ్యాప్తంగా జమిలి ఎన్నికలు నిర్వహించవచ్చని ఈ కమిటీ సూచించింది.

**స్వాతంత్ర్యం వచ్చిన తొలి నాళ్లలో..**

దేశంలో లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలను ఒకేసారి నిర్వహించడాన్నే జమిలి ఎన్నికలు అంటారు. భారత్‌కు 1947లో స్వాతంత్ర్యం వచ్చిన సంగతి తెలిసిందే. మొదటిసారిగా 1951 అక్టోబర్ 25 నుంచి 1952 ఫిబ్రవరి 21 వరకు జరిగాయి. ఆ సమయంలో దేశమంతటా ఒకేసారి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల జరిగాయి. ఆ తర్వాత 1957, 1962, 1967లో కూడా జమిలి ఎన్నికలే జరిగాయి.

# 'మన హక్కు హైదరాబాద్' ప్రచార గీతం విడుదల




ప్రజల, ప్రభుత్వ భాగస్వామ్యంతో సామాజిక చైతన్యాన్ని కలిగించే పలు కార్యక్రమాలు చేపడుతున్న హక్కు ఇనిషేటివ్ సంస్థ మన హక్కు హైదరాబాద్ కర్టెన్ రైజర్ ప్రచార గీతాన్ని శుక్రవారం ప్రముఖ సంగీత దర్శకుడు కోటి చేతుల మీదుగా హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఆవిష్కరించింది. శనివారం ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో వై డిమాలిషన్స్ ఇన్ హైదరాబాద్ అనే చర్చా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హక్కు ఇనిషేటివ్ ఫౌండర్ డైరెక్టర్ డా.కోట నీలిమ, సీనియర్ అడ్వొకేట్, సోషల్ యాక్టివిస్ట్ లుబ్నా షరవత్, సోషల్ యాక్టివిస్ట్ పంకజ్ బాసిన్, మాంట్ పోర్ట్ సోషల్ ఇనిస్టిట్యూట్ ఫౌండేషన్ బ్రదర్ వర్గీస్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు పర్యావరణవేత్తలు పాల్గొని విలువైన సూచనలు చేశారు.

ఈ సందర్భంగా హక్కు ఇనిషేటివ్ ఫౌండర్ డైరెక్టర్ డా.కోట నీలిమ మాట్లాడుతూ.. హైదరాబాద్ ను సుందర నగరంగా తీర్చిదిద్దే క్రమంలో హక్కు ఇనిషేటివ్ నుంచి మా వంతు ప్రయత్నం చేస్తున్నాం. గతంలో ప్రభుత్వం వైన్ షాప్స్ కు విపరీతంగా అనుమతులు ఇచ్చినప్పుడు ఇళ్ల మధ్య వైన్ షాప్స్ తొలగించేలా ప్రజల భాగస్వామ్యంతో ప్రయత్నం చేశాం. అలాగే నగరంలో వరదలు వచ్చినప్పుడు మా సంస్థ బాగా పనిచేసింది. మేము నగరంపై మాకున్న విజ్ఞానంతోనే కాదు స్థానిక ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని పనిచేస్తున్నాం. మాకు వివిధ రకాల టీమ్స్ ఉన్నాయి. మూసి నదిని ప్రక్షాళన చేయాలని చెరువులను సంరక్షించాలని తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి మేధావుల నుంచి , పౌర సమాజం నుంచి మద్దతు లభిస్తోంది. ప్రజా భాగస్వామ్యంతోనే నిర్ణయాలు తీసుకోవాలన్నది, విధానాలు రూపొందించాలన్నది తెలంగాణలోని ప్రస్తుత ప్రభుత్వ విధానం. అయితే సంబంధిత భాగస్వాములందరి నుంచి, ముఖ్యంగా స్థానికంగా నివసించే ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించాలని, వాటి ఆధారంగా ప్రభుత్వం విధానాలు రూపొందించాలని, నిర్ణయాలు తీసుకోవాలని మేము కోరుతున్నాం. ఈరోజు జరిగిన చర్చా కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన పలువురు సామాజిక కార్యకర్తలు, న్యాయవాదులు, ప్రొఫెసర్లు పర్యావరణవేత్తలు పాల్గొని విలువైన సూచనలు చేశారు. ఈ సూచనల ఆధారంగా హక్కు ఇనిషియేటివ్ మూసి ప్రక్షాళన, చెరువుల సంరక్షణపై తీర్మానాలను రూపొందించింది. త్వరలోనే ఈ తీర్మానాలను ప్రభుత్వానికి అందజేయబోతున్నాం అని అన్నారు. సోషల్ యాక్టివిస్ట్ పంకజ్ బాసిన్ మాట్లాడుతూ .. వై డిమాలిషన్స్ ఇన్ హైదరాబాద్ అంశం మీద చర్చా కార్యక్రమం నిర్వహించాం. నీలిమ సారథ్యంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖుల అభిప్రాయాలు సూచనలు తీసుకున్నాం. మన నగరాన్ని అందంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ మంచి సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగం కావడం సంతోషంగా ఉంది. ఈ కార్యక్రమాల ద్వారా సమస్యలకు నగర సమస్యలకు చక్కటి పరిష్కారాలను హక్కు ఇనిషియేటివ్ సాధిస్తుందనే నమ్మకం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు డాక్టర్ పద్మజ షా, కొడాలి శ్రీనివాస్, మోటూరి వెంకట దుర్గా ప్రసాద్, అశోక్ భాషిన్, పంకజ్ అగర్వాల్, డాక్టర్ నర సింహారెడ్డి, డాక్టర్ లుబ్నా సార్వత్, డాక్టర్ అనంత్ మరిగంటి, రుబీనా నఫీస్, సుజాత సూరేపల్లి, డాక్టర్ ప్రభు కుమార్,సయ్యద్ బిలాల్ , హక్కు ఇనిషియేటివ్ డైరెక్టర్లు రాహుల్ హేమ్నాని, అనూజ్ పార్థీ, సీనియర్ జర్నలిస్ట్ రావికంటి శ్రీనివాస్, భారత్ స్వాభిమాన్ ట్రస్ట్ కు చెందిన నందనం కృపాకర్ తదితరులు పాల్గొన్నారు.



## మహేష్ సరసన గ్లోబల్ స్టార్ !

సూపర్ స్టార్ మహేష్ బాబు - స్టార్ డైరెక్టర్ రాజమౌళి కాంబోలో ఓ భారీ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. ఈ క్రేజీ ప్రాజెక్ట్ కు SSMB 29గా పేరు పెట్టారు. ప్రస్తుతం ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. ఆర్ఆర్ఆర్ లాంటి గ్లోబల్ హిట్ తరువాత దర్శక ధీరుడు రాజమౌళి తెరకెక్కిస్తున్న సినిమా కావడం, అలాగే.. మూవీలో సూపర్ స్థార్ మహేష్ బాబు లీడ్ లో నటించడంతో ఈ సినిమాపై భారీ అంచనాలు పెరిగాయి. తాజాగా ఓ సినిమాకు సంబంధించిన ఓ క్రేజీ అప్డేట్ అంటూ..నెట్టింట్లో ఓ వార్త తెగ వైరల్ అవుతోంది. మహేష్ బాబు- రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా గ్లోబల్ అడ్వెంచర్ త్రిల్లర్ గా రూపొందిస్తున్నారట. ఇప్పటికే అందిన పలు అప్డేట్స్ ప్రకారం.. దక్షిణాఫ్రికాలోని అడవుల్లో ఈ సినిమా షూటింగ్ చేయనున్నారట. ఇప్పటికే జక్కన్న.. మహేష్ బాబు కోసం భారీ లోకేషన్స్ వెతికినట్టు తెలుస్తోంది. గత నెల రోజుల క్రితం జక్కన్న ఈ సినిమాకు సంబంధించిన షూటింగ్ లోకేషన్ కోసం తెగ సెర్చ్ చేస్తున్నట్టు నెట్టింట్లో ఓ పోస్టు పెట్టిన విషయం తెలిసిందే. అలాగే.. ఫస్ట్ షెడ్యూల్ షూటింగ్ ను జర్మనీలో ప్రారంభం కానున్నట్టు తెలుస్తోంది. ఈ సినిమాలో సూపర్ స్టార్ మహేష్ బాబు లుక్ కూడా చాలా డిఫరెంట్ గా ఉండబోతుంది. ఇందుకోసం ఆయన లాంగ్ హెయిర్, గుబురు గడ్డం, మీసాలతో సరికొత్త లుక్‌లోకి మారిపోయారు. ఇంతకు ముందు ఎప్పుడూ కనపడని రీతిలో ఇందులో మహేష్ బాబు కనిపించబోతున్నారట. దుర్గా ఆర్ట్స్‌పై కేఎల్ నారాయణ నిర్మించనున్నారు. ఈ సినిమా 2025లో ప్రారంభం కానున్నది. దాదాపు 1000 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కుతోన్న ఈ మూవీ లో దేశీ నటులతో పాటు విదేశీ నటులు కనిపించనున్నారు. అలాగే. ఈ సినిమా భారతీయ భాషలతో పాటు, విదేశీ భాషల్లోనూ అనువదించనున్నారు.

18 శతాబ్దంలో జరిగిన కథ ఆధారంగా రూపొందుతున్న పీరియడ్ డ్రామా మూవీలో బాలీవుడ్ హీరోయిన్, మాజీ మిస్ వరల్డ్ ప్రియాంక చోప్రా నటించనున్నారని ఫిల్మ్‌నగర్ వర్గాలు టాక్. ఈ క్రేజీ మూవీలో అధిక భాగం అడవుల్లో షూటింగ్ జరుగుతుందనీ,ఇదో ఫారెస్ట్ ఎడ్వెంచర్ మూవీ అని టాక్. ఈ మూవీ అరుదైన గిరిజన జాతికి సంబందించిన రిఫరెన్స్‌లు ఉండబోతున్నాయని, వారికి సంబంధించిన కాస్ట్యూమ్స్ కూడా డిజైన చేయించబోతున్నారు. ఈ యాక్షన్ అడ్వెంచర్ సినిమాకి రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ కథ అందించారు. ఇదిలా ఉంటే.. ఈ సినిమాలో మహేశ్‌బాబుకి జోడీగా నటించే హీరోయిన్ల జాబితాలో బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ, ఇండోనేషియా నటి చెల్సియా ఎలిజబెత్ ఇస్లాన్ వంటి వారి పేర్లు తెరపైకి వచ్చాయి. తాజాగా ప్రియాంకా చోప్రా హీరోయిన్ గా నటించే అవకాశమున్నట్టు టాక్.

## లావణ్య త్రిపాఠి పుట్టినరోజు సందర్భంగా టైటిల్ అనౌన్స్‌మెంట్

వైవిధ్యమైన పాత్రలతోకథానాయికగా తనకంటూ ఓ ప్రత్యేకమైన గుర్తింపు సంపాదించుకున్న హీరోయిన్ లావణ్య త్రిపాఠి. ఆమె ప్రధాన పాత్రలో తెరకెక్కనున్న సినిమా 'సతీ లీలావతి'. దుర్గాదేవి పిక్చర్స్, ట్రియో స్టూడియోస్ పతాకాల సంయుక్త నిర్మాణ సారథ్యంలో ప్రొడక్షన్ నెం.1గా ఈ సినిమా రూపొందనుంది. భీమిలీ కబడ్డీ జట్టు, ఎస్.ఎం.ఎస్(శివ మనసులో శృతి)తదితర విభిన్న చిత్రాల దర్శకుడు తాతినేని సత్య దర్శకత్వంలో నాగమోహన్ బాబు.ఎమ్, రాజేష్.టి ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఆదివారం (డిసెంబర్ 15) లావణ్య పుట్టిన రోజు సందర్భంగా ఈ సినిమా టైటిల్‌ను అనౌన్స్ చేసిన చిత్ర యూనిట్, ఆమెకు జన్మదిన శుభాకాంక్షలను తెలియజేసింది. 'సతీ లీలావతి' చిత్రంతో మరోసారి డిఫరెంట్ రోల్, ఎగ్జయిటింగ్ కథాంశంతో మెప్పించటానికి లావణ్య త్రిపాఠి సిద్ధమయ్యారు. త్వరలోనే ఈ మూవీ షూటింగ్ ప్రారంభం కానుంది. మరిన్ని వివరాలను త్వరలోనే తెలియజేస్తామని నిర్మాతలు తెలిపారు. మిక్కీ జె.మేయర్ ఈ చిత్రానికి సంగీత సారథ్యం వహిస్తుండగా, బినేంద్ర మీనన్ సినిమాటోగ్రాఫర్‌గా వర్క్ చేస్తున్నారు. ఉదయ్ పొట్టిపాడు మాటలు అందిస్తుండగా.. కోసనం విఠల్ ఆర్ట్ డైరెక్టర్‌గా, సతీష్ సూర్య ఎడిటర్‌గా బాధ్యతలను నిర్వహిస్తున్నారు.




## ఘనంగా "ఉల్లాసంగానే ఉత్సాహంగానే" టీజర్ లాంచ్

లోకేష్ బాబు దాసరి, శిరీష హీరో హీరోయిన్లుగా నటిస్తున్న సినిమా ఉల్లాసంగానే ఉత్సాహంగానే. ఈ సినిమాను శ్రీ మైత్రీ క్రియేషన్స్ పతాకంపై యార్లగడ్డ ఉమామహేశ్వర రావు నిర్మిస్తున్నారు. కేవీజీ రాజు దర్శకత్వం వహిస్తున్నారు. ఎండీ కలామ్, ఖదీర్ కో ప్రొడ్యూసర్స్ గా వ్యవహరిస్తున్నారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే సినిమా టీజర్ లాంచ్ కార్యక్రమం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిర్మాత తుమ్మలపల్లి రామసత్యనారాయణ మాట్లాడుతూ.. ఏ సినిమాకైనా మంచి ప్రమోషన్ చేయాలంటే పీఆర్ఓ బాగా పనిచేయాలి. ఈ సినిమాకు నివాస్ బాగా ప్రమోషన్ చేస్తున్నారు. కొత్త ప్రొడ్యూసర్ ఇండస్ట్రీకి వస్తే ప్యాషనేట్ గా సినిమాలు నిర్మిస్తారు. ఉల్లాసంగానే ఉత్సాహంగానే టైటిల్ ఫ్రెష్ గా ఉంది. టీజర్ ఆకట్టుకుంది. ఈ సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు. నటుడు జబర్దస్త్ ప్రవీణ్ మాట్లాడుతూ.. జబర్దస్త్ నుంచి వచ్చిన ఎంతోమంది హీరోలు, మంచి ఆర్టిస్టులు అయ్యారు. అలా నాకు కూడా ఈ చిత్రంతో మంచి పేరు దక్కుతుందని ఆశిస్తున్నా అన్నారు. హీరో లోకేష్ బాబు మాట్లాడుతూ.. ఈ సినిమాలో హీరోగా నటించే అవకాశం ఇచ్చిన రాజుకి థ్యాంక్స్. సినిమా కోసం మా రాజు, ప్రొడ్యూసర్స్ ఎంత కష్టపడ్డారో దగ్గరగా చూశాను. ఇదొక మంచి లవ్ స్టోరీ. ఫీల్ గుడ్ గా ఉంటూ అన్ని కమర్షియల్ ఎలిమెంట్స్ తో ఆకట్టుకుంటుందన్నారు. దర్శకుడు కేవీజీ రాజు మాట్లాడుతూ.. దేవుడు మనకు డైరెక్ట్ గా సాయం చేయకుండా మరో మనిషి ద్వారా సాయం చేస్తుంటాడు. అలా నాకు మా ప్రొడ్యూసర్స్ రూపంలో వచ్చి సాయం చేశాడు. ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి పర్ ఫార్మెన్స్ చేశాడు. నాగమహేశ్ హీరోయిన్ ఫాదర్ రోల్ చేశారు. మా హీరోయిన్ శిరీష మరో మూవీలో బిజీగా ఉండి రాలేకపోయిందన్నారు. ప్రొడ్యూసర్ ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ.. ఒక మంచి లవ్ స్టోరీని ఈ చిత్రంలో తెరకెక్కించారు మా డైరెక్టర్ రాజు. ఈ చిత్రంతో ఆయన దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకోవాలని కోరుకుంటున్నా అన్నారు. నటీనటులు లోకేష్ బాబు దాసరి, శిరీష నులు, నాగమహేశ్, బీవీఎస్ రవి, జబర్దస్త్ ప్రవీణ్, తదితరులు.



శరవేగంగా

## "బాబు జగజ్జీవన్ రామ్" షూటింగ్

స్వాతంత్ర్య సమరయోధుడు, భారత మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ జీవిత విశేషాల ఆధారంగా రూపొందుతున్న సినిమా బాబు జగజ్జీవన్ రామ్. ఈ చిత్రాన్ని పెదరావూరు ఫిలిం స్టూడియోస్, తెనాలి బ్యానర్‌పై దర్శకుడు దిలీప్ రాజా రూపొందిస్తున్నారు. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. ప్రస్తుతం రెగ్యులర్ షూటింగ్ లో ఉన్న ఈ సినిమా శరవేగంగా చిత్రీకరణ జరుపుకుంటోంది. ఈ సందర్భంగా చిత్ర షూటింగ్ విశేషాలను హైదరాబాద్ ఫిలించాంబర్ లో జరిగిన కార్యక్రమంలో చిత్రబృందం వివరించారు. ఈ కార్యక్రమంలో దర్శకుడు దిలీప్ రాజా మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ ఉప ప్రధాని బాబూ జగజ్జీవన్ రామ్ సేవల గురించి ప్రేక్షకులకు తెలియజెప్పాలనే ఉద్దేశంతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ఇప్పటికి రెండు షెడ్యూల్స్ కంప్లీట్ అయ్యాయి. బాబు జగజ్జీవన్ రామ్ వర్ధంతి జూలై 6న ఈ చిత్రాన్ని రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తున్నాం. ఈ చిత్రంలో బాబు జగజ్జీవన్ రామ్ పాత్రలో మిలటరీ ప్రసాద్ నటిస్తున్నారు. 40 ఏళ్లు కేంద్రమంత్రిగా, 50 ఏళ్లు పార్లమెంటేరియన్ గా దేశానికి సేవలు అందించి చరిత్ర సృష్టించారు బాబు జగజ్జీవన్ రామ్.గాంధీజీ, నేతాజీ, లాల్ బహదూర్ శాస్త్రి, చంద్రశేఖర్ ఆజాద్ పాత్రలు ఉంటాయి.




వర్చసా లైఫ్ స్పేసస్ ప్రొడ్లీ ప్రెసెంట్స్ వీబీ ఎంటర్టైన్మెంట్స్ బుల్లితెర అవార్డ్స్ 2023-24 డిసెంబర్ 17వ తారీఖున శిల్పకళా వేదిక, హైటెక్ సిటీలో అతిరధ మహారదులు సమక్షంలో మీ అభిమాన తారలకు అవార్డుల ప్రదానోత్సవం జరుగుతుందని నిర్వాహకులు విష్ణు బొప్పన తెలిపారు.

## 20న మార్కో చిత్రం విడుదల

పాన్ఇండియన్ స్టార్ ఉన్ని ముకుందన్ తన రాబోయే బహుభాషా చిత్రం 'మార్కో'లో భారతదేశపు అత్యంత క్రూరమైన విలన్‌గా రూపాంతరం చెందాడు, దీనిని యువ నిర్మాత షరీఫ్ ముహమ్మద్ క్యూబ్స్ ఇంటర్నేషనల్ నిర్మించింది. ఉన్ని ముకుందన్ యొక్క రాబోయే యాక్షన్ థ్రిల్లర్ మార్కో ఐఎండిబి లో అత్యధికంగా ఎదురుచూస్తున్న కొత్త భారతీయ చిత్రాల జాబితాలో అగ్రస్థానంలో ఉండటంతో భారతీయ చలనచిత్ర పరిశ్రమ ఉత్సాహంగా ఉంది. బుక్ మై షో లో మార్కో 100k వడ్డీ రేటింగ్ మైలురాయిని అధిగమించాడు. ఇది సినిమా యొక్క అపారమైన ప్రజాదరణకు, పెద్ద స్క్రీన్‌పై మాయాజాలాన్ని చూసేందుకు ప్రేక్షకుల ఆసక్తికి నిదర్శనం.

మార్కో బాలీవుడ్ చిత్రం బేబీ జాన్‌తో సమానంగా డిసెంబర్ 20న విడుదల కానుంది. ఈ ఘర్షణ బాలీవుడ్ మీడియాలో చర్చలకు దారితీసింది, మార్కో విడుదల చుట్టూ ఉన్న ఉత్సాహాన్ని పెంచుతుంది. విడుదల తేదీ సమీపిస్తున్న కొద్దీ, మార్కో చుట్టూ ఉన్న ఉత్సాహం ఫీవర్ పిచ్‌కు చేరుకుంటుంది. మార్కో మాయాజాలాన్ని పెద్ద తెరపై చూసేందుకు సినీ ఔత్సాహికులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మార్కో నిస్సందేహంగా సంవత్సరంలో అత్యంత ఎదురుచూసిన మలయాళ సినిమాలలో ఒకటి, మరియు దాని ఆకట్టుకునే ప్రీరిలీజ్ రేటింగ్‌లు దాని అపారమైన ప్రజాదరణకు నిదర్శనం. దాని స్టార్ స్టడెడ్ తారాగణం, ఆకర్షణీయమైన కథాంశం, అసాధారణమైన చిత్రనిర్మాణంతో, మార్కో భారతీయ చలనచిత్ర పరిశ్రమపై గణనీయమైన ప్రభావాన్ని చూపుతుందని భావిస్తున్నారు. ఈ చిత్రంలో చంద్రు సెల్వరాజ్ (సినిమాటోగ్రఫీ), షమీర్ ముహమ్మద్ (ఎడిటింగ్), రవి బస్రూర్ (సంగీత దర్శకత్వం), బ్లాక్ బస్టర్ 'కెజిఎఫ్' సౌండ్‌ట్రాక్ వెనుక సూత్రధారి మరియు కలై కింగ్సన్ (యాక్షన్ కొరియోగ్రఫీ) సహా ప్రతిభావంతులైన సాంకేతిక బృందం ఉంది.



## విడుదల-2 అందరికి నచ్చుతుంది: విజయ్ సేతుపతి



విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కలయికలో రూపొందిన 'విడుదల 1' చిత్రం ఎంతటి ఘన విజయం సాధించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆ చిత్రానికి సీక్వెల్‌గా విజయ్ సేతుపతి, వెట్రీమారన్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'విడుదల 2'. డిసెంబరు 20న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.. ప్రముఖ నిర్మాత , శ్రీ వేధాక్షర మూవీస్ అధినేత చింతపల్లి రామారావు. ఈ చిత్ర తెలుగు హక్కులను దక్కించుకున్నారు. కాగా ఈ చిత్రం ప్రమోషన్స్‌ల్లో భాగంగా హీరో విజయ్ సేతుపతి, హీరోయిన్ మంజు వారియర్ ఆదివారం హైదరాబాద్‌కు విచ్చేశారు. ఈ సందర్భంగా చిత్రం యూనిట్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా హీరో విజయ్ సేతుపతి మాట్లాడుతూ '' విడుదల 2 సినిమాలో నటించడం ఎంతో గర్వంగా ఉంది. తెలుగు ప్రేక్షకులకు ఇచ్చే సపోర్ట్ ఎంతో గొప్పగా ఉంటుంది. ఇటీవల నా మహారాజా చిత్రాన్ని సూపర్‌హిట్ చేశారు. ఆ కోవలోనే విడుదల 2 కూడా మిమ్ములను ఎంతగానో అలరిస్తుందనే నమ్మకం వుంది. ఇళయరాజా సంగీతం ఈ చిత్రానికి బాగా ప్లస్ అవుతుంది. అందరూ ఈ చిత్రాన్ని థియేటర్‌లో ఎక్స్‌పీరియన్స్ చేయాలి. అందరిని ఎంతో సంతృప్తి పరిచే చిత్రమిది'' అన్నారు.


Edited, Printed, Published & Owned by Dr. KACHAM SATYANARAYANA. Printed at DVM Multi Colour Offset Printers, Dilsukhnagar, Hyderabad - 500060. Telangana. Published at #204, 2nd Floor, Badam Complex, Opp. Metro Pillar No. 1560, Chaitanyapuri X Road, Hyderabad - 500060. Telangana.EDITOR: Dr. KACHAM SATYANARAYANA. Cell: 9441222429 | Email: vishwambhara.daily@gmail.com


జై తెలంగాణ
జనహృదయనేత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి
మాజీ శాసనసభ్యులు
గౌ॥ శ్రీ ॥ డా ॥ గాదరి కిషోర్ గారికి
జన్మదిన
శుభాకాంక్షలు
శ్రీమతి & శ్రీ రచ్చ కల్పన లక్ష్మినరసింహా రెడ్డి
మాజీ ఎం.పీ.పీ - మోత్కూర్, మదర్ డైరీ డైరెక్టర్